రాధామాధవ సంవాదము

కర్త:

వెలిదిండ్ల వేంకటపతి.

యస్. అప్పలస్వామి అండ్ సన్సు
పబ్లిషర్సు అండ్ బుక్ సెల్లర్సు,
రాజమండ్రి.
1949

వెల 1-0-0

గౌతమీ ముద్రణాలయము
ఇన్నీసుపేట - రాజమండ్రి.
21-2-49 - 1000.

శ్రీరస్తు

రాధామాధవసంవాదము

ప్రథమాశ్వాసము

క. శ్రీరుక్మిణీమనోహర, కారుణ్యసుధాసముద్ర కంసమథనయ
శ్రీరాంబరీషసుజనా, శ్రీరచిదానంద కృష్ణగోపమునిందా. 1

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నారచియింపంబూనిన రాధామాధవ సంవాదం బను
మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన. 2

చ. అనవరత ప్రబోధకరమా మిథిలాపురమందు నొక్కనాఁ
డనఘుఁడు ధన్యుఁడౌ జనకుఁ డార్యులతో సుఖలీల నుండి సొం
పున సకలావతారములపుణ్యకథ ల్వివరింప వించు నా
చనవున వేఁడెఁ గృష్ణకథ సత్యనిధిన్ శుకయోగిరాయనిన్. 3

చ. అడిగిన భక్తితోడఁ బులకాంకితుఁడై నయనాంబుజంబులన్
వెడల ముదంబుధార యదువీరుని గృష్ణుని సన్నుతింపఁగాఁ
బడసితి నెంతభాగ్య మని పద్మదళాక్షుఁ దలంచి మ్రొక్కుచున్
బడలిక దీఱఁ బాపములు వాఱఁగ భాగ్యము చేర నిట్లనెన్. 4

గీ. జనకరాజేంద్ర వినవయ్య సావధాన, మతిని గృష్ణుని చరితముల్ మహిని విందు
మవి రుచింపవు మాకు మాయనుభవంబు, చెలగుశృంగారరూప మాఁ జిత్తగింపు. 5

మ. యమునాతీరమునందు బృందవరి బాగొప్పల్లె వ్రేపల్లె నా
నమరున్ గొల్లలపల్లె తజ్జనులభాగ్యం బెంతవర్ణింతు మి
ల్లముగా నందుఁడుఁ గొల్లవాడుదుఱు పాల న్నేతఁ ద న్నేతన్నై
యమితానందుడుఁ నందుఁ డందు దగు దేవాధీశభోగంబులన్. 6

సీ. తీరుగాఁ గైసేయు తేరులచందానఁ, బోడుగులతోడి యాఁగదుపు లమరఁ
గనుఁగొనక మదించుగజములక్రైవడిఁ, గొమ్ములవృషభమ్ము ల్మొక్కమురుమిసులఁ
జివ్వకు నటు కాలు ద్రవ్వువీరులరీతిఁ, జలపోరి పెనగుకోడెలు చెలంగఁ
బెంగున దాఁటుతురంగంబులవితానఁ, జురుకైనలేఁగలు సొంపుమిగుల

గీ. నదియె చతురంగబలములై యతిశయిల్ల, మొల్లమై యున్నవ్రేపల్లె నల్లుకొన్న
ఫలితవనములు కోటలై పరిఖవిల్లు, నందుఁ జెలువొందు నందుఁ డానంద మొంది. 7

క. ఒకపశువుఁ బ్రోచువానికి, సకలఫలంబులును గల్గు సంతతమును కో
టికిమించుపశుగణంబులఁ, బ్రకటంబుగఁ బ్రోచు నతనిఫల మే మందున్. 8

గీ. అతనిపుణ్యంబునకొ లేక యతనిపుణ్య, పత్నియగు యశోదాదేవిభాగ్యమునకొ
కృష్ణుఁ డుదయించె వారి కింకేమి తెలుప, జలజనయనునిభక్తవాత్సల్యమహిమ. 9

చ. చిగురులపాదముల్ కళలఁజిక్కెడువ్రేళ్ళు నొయారిపిక్కలున్
జిగితొడ లందపుంబిఱుఁదుఁ జెన్నగుబొజ్జ వెడందఱొమ్ము బా
గగుకరముల్ మనుంగళము నద్దపుఁజెక్కిలు నవ్వుమోము తే
టగుకనుదోయి ముద్దుగురియన్ బెరిఁగెన్ హరి యందు బాలుఁడై.

సీ. పట్టాభియోగసౌభాగ్యము ద్దిలకించి, నందుండు పంతతానంద మొందఁ
దొట్రుపల్కులు ముద్దుదొలఁకునవ్వులుం గాంచి, మురిసి యశోద సమ్మోద మంద
నవమోహనాంగసౌందర్యంబు భావించి, పసిగాఁపుగుబ్బెతల్ పైఁబడంగఁ
బూఁటపూఁటను వృద్ధిబొందురూపముఁ జూచి, జనులెల్ల నాశ్చర్యమునఁ జెలంగఁ

గీ. దలిరువలె గోమునై మొగ్గవలెను సోగ, యై యలరువలె మృదువునై కాయవలెను
బెక్కువై పండువలె నెఱచొక్కమగుచుఁ, దేనెవలెఁ దేటయై శౌరి తేజరిల్లె 11

ఉ. అప్పుడు లేఁతప్రాయమున నాడెము నందునిముద్దుఁ జెల్లెలౌ
కప్పురగంధి రాధ యనుకన్నియ యొక్కయనామధేయుఁ ఖి
న్నప్పుడె పెండ్లియాడి మగఁడంచని చూడదు వాని వాఁడు నా
యొప్పులకుప్పఁ గన్గొనఁగ నోడును బ్రీడను గొల్లవెట్టిచేన్. 12

క. వెన్నెలను జలువ పుట్టిన, చెన్నునఁ బువ్వులను దావి చెలఁగినరీతిన్
గన్నియసకలాంగంబులఁ, దిన్నఁగ నొకవింత వొడమె దినదినమునకున్. 13

క. వనిత తనుఁదానె చూచుక, తనలోఁ దా నుస్సు రను విరాకై తనకున్
దనసొగసుకుఁ దనముచ్చట, కనువైనప్రియుండు లేని యారాటమునన్.

క. తొల్లి తప మేమిచేసెనొ, కొల్లగఁ బసిపాలుఁడైన గోపాలునితో
మల్లాడుచు నెల్లప్పుడు, సల్లాటల నుండు రాధ జిలిబిలితమిచేన్. 15

క. బాలుఁ డగుశౌరి నెత్తుక, హేలాగతి ముద్దులాడు నేపొద్దు వృథా
కాలక్షేపంబునకును, జాలిక రాధాలతాంగి చాలవిరాళిన్.

ఉ. భావిఫలాభిలాషమున బాలుని కేమఱి కగ్గు వెట్టుఁ బె
య్యావులపాలతో జలకమార్చును దాఁ దొడనుంచి యేమిచూ
చేవనినవ్వుచుఁ బయఁటచేఁ దడియొత్తి సిరామరక్షతోఁ
గావుగఁ జుక్కబొట్టు నొసలఁ ఘటియించి కదించు నుయ్యెలఁ. 17

ఉ. నావెలలేనిమానికమ నాతొలినోముల మెట్టపంట నా
దేవుఁడ నామనోరథముఁ దీర్ప జనించినచక్కనయ్య నా
జీవనజీవనంబ యదుశేఖర యించుక నిద్ర పోఁగదే
యో వెడమాయకాఁడ! యని యుయ్యెల నూఁచును రాధ మాధవున్.

గీ. ఏమఱించి కృష్ణుఁ డిండ్లలోఁ జొరఁబడి యున్న పాలు పెరుఁగు వెన్న నెయ్యి
కొల్లలాడుచుండ గోపిక లొకనాఁడు, దొమ్మిగూడి రాధతోడ ననిరి. 19

క. ఉట్లపయి నున్నవెన్నల, చట్లను గొంచుఁబోయి సంగాతులతో
నాట్లాడఁదొడఁగె మాబ్రతు, కెట్లా కడవెళ్ళునమ్మ యిట్లాగయినఁ. 20

క. ముద్దిమ్మని బలిమిని మా, ముద్దియచే నున్నవెన్నముద్దలు గొనె నీ
ముద్దులబాలుఁడు నీ కిది, ముద్దయినన్ గొమ్మమాకు ముద్దటవమ్మా. 21

క. బంతులటంచును జెలిచను, బంతులు బిగఁబట్టి లేదు బంతి యటంచుఁ
గంతులు వైచెను మముఁ గని, కాంతా యిటు తగునె యింతకలవారలకుఁ. 22

క. మందకుఁ జని రాఁగను మా, మందగమన నాఁగి నీదుమగఁ డెవఁ డనుచున్
గందువమాటల నడిగె, న్నందమె మనజాతి కిట్టి యాగడము చెలీ. 23

క. నీవైన బుద్ధి తెలుపుము, నీవలనను గాకయుండె నేమె యశోదా
దేవికిఁ దెలిపెద మనఁగా, నావేళకుఁ బులిమిపుచ్చి యారాధ వడిఁ. 24

క. ముద్దిచ్చును గోపాలుఁడు, వద్దను నశయాడుచున్నవార్తలు విన్నఁ
గద్దించును లేదన్నను, బద్దించును జూడకున్నఁ బరితాపించుఁ. 25

ఉ. ఓయి మనోహరాంగ పనియున్నది పోయెదుగాని యిట్లు రా
వోయి మహానుభావ యని యూరక పిల్చును బిల్వ నేమి రా
ధా యని యాతఁడున్ బలుకఁ దా విని నవ్వుచు వేగ నిందు రా
వోయి భుజింపఁగావలదటోయి యటంచు వచించు బాళితోఁ. 26

చ. పదుచులతోడ నాడ పసిబాలుఁడవా వలదన్న మాన వా
గడములు కొన్ని నేర్చితివి కల్లరి వైతివి కొల్లకాఁడ వై

దుడుకులు సేయసాగితివి దొంగిలఁజొచ్చితి వేమి తెల్పినన్
వడిగఁ బరాకుచేసికొని వాకిటి కేగెదు పిల్వఁబిల్వఁగన్. 27

ఉ. బుద్ధులు దెల్పఁబోవుగతిఁ బూనుక కన్నులు పుల్ముకొంచు నే
ప్రొద్దున లేచి యిండ్లఁబడి పోయెద వమ్మక చెల్ల పిన్నవుం
బెద్దవుఁగావు బువ్వ దినిపించెదఁ జక్కనిసామి రార నా
ముద్దులకృష్ణ రార యని మ్రొక్కుచుఁ జీరును రాధ మాధవున్. 28

ఉ. అల్లుఁడ దొండపండు వలెనా యని వాతెర యాన నిచ్చు నీ
కొల్లవె పుట్టచెండు లివిగో యని చన్నవఁ బట్ట నిచ్చు రా
గిల్లి మయూరపింఛ మడిగేవని పెన్నెరు లంట నిచ్చుఁ బో
కల్లరి యంచుఁ గృష్ణుఁడు నగ న్నగి రాధ యదేమిరా యనున్. 29

సీ. తీరుగాఁ గస్తూరితిలకంబు దిద్దుచో, గమకించి చెమ్మోముఁ గదియఁజేర్చు
హాయిలుగా గంధంబు మెయినిండఁ బూయుచో, బరికించియిక్కువల్ గరిగినంటు
మెలపుగా సిగను బూవులదండ చుట్టుచో, బులకించి కుచను వీఁపునఘటించు
హారువుగాఁ గై సేసి యద్దంబుఁ జూపుచో, దిలకించి తనమోముఁ దెలియఁజూపుఁ

గీ. జెలఁగి మాటాడబోవుచోఁ జెక్కు గీటు, బిలిచివీడెం బొసంగుచోఁ బెదవిఁగొఱుకు
గదిమి పైఁబడఁ దిగుచుచోఁ గౌఁగిలించు, దమిమనంబున నాఁటిరాధావధూటి. 30

క. కడిమాడ నేయుభోజన, మిడుఁ బిడికిట నిముడు వలువ లిచ్చును బెడఁగా
దొడవులు దొడుగును బడిబడి, గడెగడె కొకవింతసొగసు గావించు హరిన్. 31

సీ. ఎవతెతో సయ్యాట మింటిలోన నటించు, భయపడ నదలించు బైటనుండి
చంటిపైక సడల్చి జారుపైఁట ఘటించి, యేది బాగని వేఁడు నెదుటనిల్చి
వాకిట మగవారు రాకుండ నిలుమంచు, జలువకోక ధరించుఁ దలుపుమూల
దాఁగ నేరవు పల్కుదారి గాదని దూరు, వలదని మురిపాన వద్దఁ జేరు
నాఁడునాఁటికి గోపాలుఁ డీడుమీఱి, తొలుత నూనూఁగుమీసాలతోఁ జెలంగఁ
బదరి మునుపలెఁ బైబక్కఁబడఁగ నళికి, బెళఁకు వగఁగుల్కు మురునికి బెదరి రాధ.

క. ఆరాధమనోజవ్యథ, నీరీతుల నిరుగుపొరుగు లెఱుఁగకయుండన్
గారాబు సేయఁ గృష్ణుఁడు, చేరక తా నదె పరాకు చేయుచునుండెన్. 33

సీ. తొలుదొల్తఁ బసిగాపుఁగులుకు గుబ్బెత యొంటి, పాలైనమోము తప్పకయెచూచుఁ
జూపువెంబడిఁ దన్నుఁ జూచి సిగ్గున నిల్వ, దలయూఁచి కోరికల్ దెలియ నవ్వు
నవ్వువెంబడిఁ బిన్ననాటిముచ్చిక లెంచి, నను నయోదయజూడ వనుచుఁ బలుకుఁ
బలుకువెంబడి గేలఁ బైఁటకొం గెడలించి, నునుజన్నులోన బొమ్మునకుఁ జేర్చు

గీ. జేర్చి మునిపంట జిగిమోవిఁ జీరనొక్క, నొక్కి సొక్కించి మురుకేళి స్రుక్కఁజేయుఁ
జేసి కనుమాటి యింటికిఁ జేరనరుగు, నఁగి తనుగానిరీతి తనంతనుండు 34

క. ఆచిన్నెలు సవసవఁగా, జూచాయఁగ విని చలించి స్రుక్కినరాధన్
జూచి యదేమే రాధా, నాచాయన్ సిగ్గుపడెదు నాహరి కనియెన్. 35

సీ. చెంత నీవునులేక చింతతోఁ బవళించి, నిదురబోవుచునుండ నిన్నరేయి
కలలోన నొక్కచక్కనిరాచకొమరుండు, దోఁచె నెవ్వఁ డటంచుఁ దోఁచదాయె
నొకకొంతసేపు తప్పక చూడఁజూడంగ, నీపోలికైయున్న నీవటంచు
రార కృష్ణాయని బారతోఁ జేసాఁప, నేమె రాధాయని యెదురుకొనుచు
గీ. నెనసి యేమేమొ వింతగా నింపొనర్చి, నంత మేల్కాంచి నినుఁగాంచి యదితలంచి
మురిపెమున నిన్నుఁజూడక మోమువంచు, కొంటి నాసిగ్గు నేమనుకొందు నోయి.

మ. అనినన్ బక్కున నవ్వి చిక్కితివి రాధాసాధువే యంచు నుం
టిని నీనాధునిమీఁది ప్రేమ వినఁగంటిన్ దుంటవిల్లంట వెం
టనె యంట న్ననవింటితూఁపు లెద నంటన్ దుంట లింకేల నీ
ధ్వని వాచారసభావభావభవగాధల్ నీవగ ల్దెల్పెడిన్. 37

క. విరిదాఁపఁ దావి దాఁగునె, పరిపరి పలుకేలనిజము పలికితి వౌ నా
ధర వినమె "సత్యవాణీ సరస్వతీ" యటన్నమాట చదువులలోనన్. 38

క. అనిపల్కి శౌరిపలుకుల కును మెచ్చుచు నిన్నినాళ్ళకును నీవైనన్
మనసెచ్చెఁగ చిక్కఁబట్టితి, తనుఁ బో యని కృష్ణుతోడఁ దానిట్లనియెన్. 39

సీ. కండచక్కెరపానకంబు గావలెనందు, వదిగోరవేమిరా యంబుజాక్ష
రంగుబంగరుబొంగరాలు గావలెనందు, వవి గోర వేమిరా మదనజనక
యిసుకతిన్నెలమీఁద నెక్క గావలెనందు, వది గోర వేమిరా మదనరూప
తోడిబాలురతోడ నాడగావలెనందు, వని గోర వేమిరా యమరవంద్య
గీ. తియ్యనైయున్న యలమోవితేనె వలతో?
జంటగొనియున్న యలచన్ను లంటవలతో?
త్రొక్కికదసినపిఱుఁదుల నెక్కవలతో?
జోడువాయక స్త్రీలతో నాడవలతో?

ఆ. నీకువాడ మెల్ల నిన్నరాతిరి గంటి, నమ్మ చెల్ల న్నినను నమ్మరాదు
నవ్వుగాదు రేయి నాప్రక్కలోనుండి, కలువరించలేద చెలులనెల్ల.

ఉ. అందుల కాసయేని మగవాండ్రపయిం బడి మూఁడు వొందఁగా
నెందుకు కంటి కింపయినయింతుల నల్గురిఁ బెండ్లిసేయనో

పొందుగఁ బ్రొద్దుపోకలకుఁ బూనితి వేనియు వేము నేరమో
యందఱవంటిముచ్చటలు నాటలు పాటలు నోటిమాటలున్. 42

క. చిన్నప్పుడె యెడఁబాయక, కన్నుల నిన్నెపుడుఁ జూడఁగలిగుండును నేఁ
డెన్నంగ నీదుసముఖము, క్రొన్నెలపొడుపయ్యె గగనకుసుమం బయ్యెన్ 43

చ. అఱమరలేక నీకొఱకు నల్లికబిల్లికగా వసింతు మి
ద్దఱ మపు డెవ్వరున్ మనలఁ దాఁకి తలంపరు నేఁడు వింటివో
మఱి వినలేవొ యీజనులమాటలు వాడల నాడ నాడ నీ
పరువులు చూచి నాపయిని పాపముఁ గట్టిరిఁ కేమి తెల్పుదున్. 44

క. మచ్చరమున నొక్క రనుకొన, నొచ్చెము నాయందుఁ గలదె యొకనాఁడైనన్
ముచ్చటగా నినుఁ గౌఁగిఁట, గ్రుచ్చితినో లేనిచొరవకుం జొచ్చితినో 45

క. నే నిందుకొఱకె నవ్వస, హా నోడుదు పట్టినింద లందితి నయ్యో
యైన నిఁక నాయె నందుకె, పూనుద మందఱకుఁ గన్ను పొడిచినరీతిన్. 46

క. నామనసులోనికోరిక, నీమజనంబులె నిజంబు చేసిరి మనకీ
నీమం బెందుల కీవఱ, కేమాయెను గొదవ లోను లిటులాడుటచేన్. 47

సీ. చూడ నేర్చిననాఁడె సొలపుగా మునుమున్నె, చేరంగ ననుఁ గటాక్షించినావు
నవ్వ నేర్చిననాఁడె ననువుగాఁ దొలుదొల్త, నాతోడ వగగుల్క నవ్వినావు
పల్క నేర్చిననాఁడె భావంబుగా ముందు, నత్తత్త రమ్మని యాడినావు
నడవ నేర్చిననాఁడె నమ్మికగాఁ దొల్త, వొడరి చేపట్టి కాల్ ద్రొక్కినావు
కాఁడు సేయనియోజన నేఁడు గలదె మఱఁదు దైవంబు సాక్షులు మనమనములు
విను సదాచారనిరతులు విబుధులైన, ఘనులు తారాశశాంకులు గారె మనకు. 48

చ. అన విని రామ రామ యిటు లాడఁగఁ జెల్లునె నీకుఁ గాక నా
మన సరయం దలంచితివొ మక్కువతోఁ గరుణించి నీవు పెం
చినతను వింత నీ వగడు సేసిన కాదను వార లెవ్వ రిం
దున కొడిగట్టినన్ వెనక దోసము గాదఁటె రాధికామణీ. 49

క. నీతోడఁ జర్చ సేయఁగ, బోతే నామనసు కొకటి పొడమినఁ బొడమున్
నీతోడఁ బలుకరా దిఁక, వాతప్పితి మొదలఁ బడుచువాఁడను నేనున్. 50

క. అని విఱుగ నాడి యంతనె, తనసంగడికాండ్రు పిలువ, దానాపలుకుల్
విని హో యని యెలుఁగిచ్చుచు, వనజాక్షుఁడు వెడలె మరల వచ్చెద ననుచున్.

చ. రమణియు నంతఁ జేదొరకురత్నము నాఁచుకపోయినట్టు లోఁ
గుములుచు నేరికిన్ దెలుపఁగూడక దొంగను దేలుగుట్టు చం
దమునఁ దపించుచు న్నలిననాభుఁడు మున్ విడనాడినట్టివా
క్యములనుసంగతుల్ తఱచుగాఁ దలబోయుచుఁ జింతసేయుచున్. 52

గీ. పొరుగులిరుగులచెలులతోఁ బోయె ననుచు, గొండెములుదెల్పను యశోదకోపగింప
శౌరి రూపింపుమని తన్నుఁ గోర నెవరి, నడుగవచ్చెదుపడుచుల నడుగుమనును. 53

సీ. పనిలేనిపని జారుపైఁటతో నడయాడు, ముసిముసినగవుతో మోము వంచు
గడెగడెకొకవింతగా మేనుఁ గైసేఁయు, దోడిబోఁటుల వృథా దూరి పలుకుఁ
బలుమారు ముంజేతిచిలుకను ముద్దాడు, గని కానటులఁ గ్రేగంటఁ జూచు
నొంటిపాటైనచో నుస్సురు మని నిట్టూర్చు, దనుఁజూచునెడ గిరుక్కునఁ దొలంగు

గీ. నవల నివలను గుసగుసల్ సవసవలుంగ, వినియు వినములుగాఁ జేసికొనుచు మొనటి
నీటులకుఁ బోక పోవక నిలువలేక, మరియు నీలీల గోపాలుప్రేమాల రాధ. 54

క. డాయు ననుఁ జెంతఁ బిలిచితి, వాయను నిన్నెనుఁ బిల్వ నంచన నట్టే
పోయి నుసుబువ్వు లివి వలె, నే యనునవి వలదటన్న నిఁక నెట్టు లనున్. 55

ఉ. ఘల్లున మ్రోయ నందియలుం గజ్జెలుం మువ్వలుం సందడింపఁగా
వల్లనిమ్మేనుడా లమర నవ్వుచు నల్లన నీవు రాఁగ రా
గిల్లుచు రబాతో దిగియ గిల్లెద వేమిర మెల్ల మెల్లనే
యల్లుఁడె యర్థమియ్యమని యందురు గావున నెవ్వఁ డేమనున్. 56

క. రారా నందకుమారక, రారానవనీతచోర రారా కృష్ణా
రారా రాజులయేలిక, రారా ముద్దులమురారి రారా శౌరీ.

శా. రారా నందకుమార రార యదువీరా రార రాకాసుధా
ధారాకార మనోహరాంగ దయలేదా యైన నాయింటికిన్
రారాదా నినువంటివాని కిది మేరా నిన్ను నేమంటిరా
యేరా నీదగుజాంటితేనె తెరమో వీరా మనోవల్లభా. 58

చ. ప్రకటమనోజరూప పసిబాలుఁడ వంచును నమ్మి ప్రక్క నుం
చుక నిదురించఁగాఁ బుఱుకుచున్ గుచముల్ బిగఁబట్టి మేను మే
నికిఁ గదియించి పల్పెదవి నిల్పితి వేమిర మేనమామపో
లికలకుఁ జొచ్చినాఁడవా? భళీ యనుచున్ దలయూఁచి నవ్వుచున్.

గీ. ఒంటి నెదురైన రాధ యోరోరి కృష్ణ, దాళు తాళు మటంచనఁ బాళు శౌరి
పదుగు రున్నప్పుడొకమాట పైఘటించి, తాళు తాళు మటంచనుఁ దనకుఁదానె.

చ. విడు విడు నీకొసంగ నని వేఱొకబాలున కొక్కఁతియ్యమా
మిడిఫల మీయఁబోవ బలిమింగొని తా మొనపంట నొక్కి గ్రు
క్కెఁడురస మాని సీత్కృతు లొగిం జెలఁగం దలయూఁచి చూచెఁ గే
రడమున రాధికామధుర రాగసుధాధరవీటి సారెకున్. 61

క. ఆముద్దు చూచి రాధిక, యేమటితి నదేమి చూచి తీవన నగి నే
నేను నినుఁ జూచినట్టులు, నీమనసునఁ దోఁచెఁ దెలుపు నీవని వేఁడన్. 62

చ. తెలిపెద రమ్మటంచు సుదతీమణి దుప్పటికొంగుఁ బట్టి లో
పలిపడకింటికిన్ దిగువఁ బద్మదళాక్షుఁడు మోడిమానిసిం
బలెఁ జని తెల్పుమంచనిన మంచిది పానుపుఁ జూడుమన్న ని
శ్చలుఁడయి కొంతసేపునకు జవ్వనిఁ దప్పక చూచి యిట్లనున్. 63

ఉ. మొన్ననె తెల్పలేదఁటవె మొన్నటి నిన్నటి పిన్నవాఁడ నాఁ
కొన్నను నీవు భోజనము కోరి యిడన్ వలె నెత్తిపెంచినా
వెన్నఁడు లేనిమాట లిటులేటికి నాడెదు మాటిమాటికిన్
గన్నులఁజూడు మల్లుఁడను గానఁటవే యన రాధ యిట్లనున్. 64

సీ. పసిబాలుఁ డందునా పరికింప నూరిలో, నీవు జూడనియట్టి నెలవు లేదు
పగఁ గానవందునా మగఁడు నీవే యని, నీరాకఁ గోరని నెలఁత లేదు
విన నేర వందునా విద్యలయొరగల్లు, నీ వెఱుంగనిపాటి నీతిలేదు
దయఁజూడ వందునా ప్రియముతో నయముతో, నీవు లాలింపని నెలఁత లేదు

గీ. అన్నిటను జాణవే యౌదు వైన నాదు, కూర్మి నెఱుఁగనిదొక్కటే కొదవ నీకు
నీకు నీయంతఁ దోఁచని నెపరు కలిమి, వచనరచనలఁ దెల్ప నెవ్వరితరంబు. 65

ఉ. పెంచినదాన నంచుఁ దలఁపించెదు సారెకు సారె నీడు ప్రా
పెంచినదాన నౌను నిది యెన్న రహస్యము మావిపిల్కలన్
వంచనలేక పాదినిడి వారక పోషణచేసి పెంపు గా
వించుట తత్ఫలం బనుభవింపనొ యన్యులపాలు సేయనో. 66

మ. వినరా శాపుల కేమి కాముకుల మున్ విన్నాము కన్నాము తే
నినుఁబోలంగలవానిఁ గాన మవుశె నీనేర్పు లోకంబులె

ల్లను గల్పించినధాత భారతికి యేలా లోలుఁడై వావి గై
కొనఁడాయె న్నిటువంటిసామెతలు నీకు న్నాకుఁ గానున్నవే. 67

ఉ. లేదని కుందినఁ ఫలము లేదని దైవము దూర నేల ? నీ
కే దయరాపలెన్ వెనుక నీవె తలంచుక చేరఁదీవలెన్
కాదని పైకొనన్ వదుప గాదని నిన్నెద నమ్మియుంటి నీ
వే దయలేక నన్నుఁ గడ కింతకుఁ దెచ్చుటఁ నేఁ డెతెంగితివా. 68

శా. ఓహో యత్తను నంపెనేని నతఁ డాయుష్మంతుఁ డౌనంట నా
యూహాలోకము సామెతాయె నన వేదోక్తంబు గాదందువే
నాహా మంచిది భూమిసామికిని నాలై యుండి యత్తొట సం
దేహంబా యిది వేదమందె వినవా నీమాట నీకే తగున్. 69

ఉ. ఎన్నఁడు పెద్దవాఁ డవుదు వెన్నఁడు జాణతనంబు నేర్తు వీ
వెన్నఁడు నామనంబు ఫలియింపఁగఁజేయుదు వంచు గోరి నే
నున్నది వల్లవీజనుల యుల్లముఁ జల్లగఁజేసి మెచ్చుకొం
చు న్ననవింటివానిపని చూఱలు వెట్టుటకా మనోహరా.

ఉ. భూషణభూషితాంగ పరిపుల్లసరోరుహనేత్ర నీకు సం
తోషము వచ్చినప్పుడె ననున్ దయజూతువు గాక యూరకే
దోషమ్ములంచు నన్నెతలఁ ద్రోయకు నేనిఁక మాన నీవపు
ర్వేషవిలాసమేఘము భరించెద మత్కుచపర్వతంబులన్. 71

క. విను కామండిన వేళ్లొక, తనువున నినుఁ జెట్టఁబట్టఁదలఁచెద నపుడున్
వినవేమొ వావివరుసలు, తనువులకర్మంబొ జీవధర్మమొ చెప్పుమా. 72

వ. అనిన నబ్బాలికామణికి గోపాలమాడామణి యిట్లనియె.

ఉ. క్రమ్మక యెన్నిపల్కెదవు కానివిపోనివి గుంపునేసి వే
దమ్ములు నీతులుం దగవు ధర్మము శాస్త్రములున్ స్మృతుల్ పురా
ణమ్ములు నీకుఁ జక్కనయినన్ నినువారికిఁ జక్కనౌనె ని
పమ్మతు లూరివారలకుఁ జాటవలెంగద నేఁడు ముందుగన్

ఉ. మంచితెనాన వద్దనినమాటలు నీకెగబోతె లయ్యె నా
నంచు భవత్ప్రియంబునకు నై వినినం గొఱగాదిదేల నీ
కించుకవల్ల నేమి యొకయించుక వావి దలంచుకొమ్ము ను
న్నించుము నన్ను ముచ్చటయు నేస్తముఁ జాలదె రాధకామణీ. 75

ఉ. వెంటనె పాప మేల యవివేకము గట్టెదు వావి గాదు వ
న్నంటకు మన్న అంతులిడి యల్లనిమంచితనంబు లేదు పొ
మ్మంటివి యత్తనేయుపని కాఱడి లేదనుటే నిజంబు నీ
వంటియభిజ్ఞురాలి కిటులంటివి మంచి వొకో తలంపఁగన్. 76

గీ. అవనిఁ గాంతలు స్వేచ్ఛావిహార లగుట, తెలిసియే కాదె బ్రహ్మ విధించినాడు
మగువకొక్కఁడె మగవాఁడు మగఁడుగాఁగ, రాధయిది ధర్మశాస్త్రవిరోధముగద.

వ. అనిన గోపాలగ్రామణికి రాధికావధూమణి యిట్లనియె.

క. మహిఁ దేహ సుఖ మెఱుంగక, తహతహపడి పరసుఖంబుఁ దాఁ గన కిహమున్
సహి పరమున్నహి యైతే, సహజతు యామగనిఁ గొల్వఁ జలమో ఫలమో. 78

మ. గతి వీఁడంచును బిన్ననాఁడు తమవేడ్కన్ బెద్దలొప్పింతు రె
వ్వతె కెవ్వాఁడు మగండొ కానరు మనోవాక్కాయకర్మంబులం
బతి యెవ్వాఁడని తోఁచె వాఁడె పతిగా భావించునాతే పతి
వ్రత నాసమ్మతి మీమతంబు చెడుత్రోవన్ బోవ నే వెట్టినే. 79

క. ఒక్కటి గలదైన మనో, వాక్కాయములందుఁ జెడ్డవారలత్రోవల్
ద్రొక్కక మక్కువ నొక్కఁడె, దిక్కని దక్కినదియే పతివ్రత తలఁపన్. 80

క. మగఁడు మగండని మగువలు, తగవులు నడపినను గాక తమ రొల్లనివో
నగుఁ గాదని దండించునె, తగవున ధర్మాసనమునఁ దగి మగఁడో హో. 81

క. నిను నేఁ గాదన నేమో, యన వెఱతును గాని మిగిలినందులకైతే
ననువారు వీరు నాఁగా, దనఁగాఁ బనియేమి యొకరికై బ్రతికెద నే. 82

చ. బుడుతవు నీ వసడ్డతనముల్ బచరించెదు బుజ్జగించి నే
నడిగినఁ బాపమంచనెర వంతకు నీకుఁ బనేమి నీకుఁగా
బడిబడి బాలనాఁడు మఱి పాలును నుగ్గిడనాఁడు నుగ్గునుగా
నడపుచు నేనె పెంతునట నాకు స్వతంత్రత లేకపోయెనే. 83

చ. పలుకుల కేమి యేవగను బల్కఁగఁజాలవు నిన్ను మించి యు
క్తులు పచరింప వాతరమె, తొల్లిటివారలయాడికోలుమా
టలెఱుఁగద పల్కఁబోయిన నోడంబడికల్ పనిగావు నాపయిన్
చలమొ ఫలంబొ యేల కరసానలబట్టెదు మాక్తికంబులన్. 84

ఉ. పాపము పుణ్యమేర్పరుపఁ బొల్పడినాఁడవె నీవు నీకు నీ
పాపము లేల నీకొలఁకుఁ జైబడి దీనత నొందజేసె నా

పాపము నిన్నుఁ గూడఁగలభామల కబ్బెను బుణ్య మిందుపైఁ
బాపము పుణ్యముం గలదె భావమునన్ బరికించి చూడగన్. 85

శా. పో నామాటలు పూర్వపక్షములుగాఁ బోనాడి పోనాడి యా
నా నీమాటలె నిల్పుకొంటి నవి సిద్ధాంతంబుగాఁ జేసి నీ
తో నింకేటివితండముల్ పలుక నేర్తు న్నేఁటితో నిగ్రహ
స్థానం బైతిని నీవి దెల్పుపలుకే శాస్త్రంబు తర్కింపఁగన్. 86

క. శృంగారకవితవంటిది, యంగన కడుఁ బ్రేమచేత నానందముతో
నంగీకరించినం దగు, భంగంబున కోర్వఁగలదె భావజ్ఞనిధీ. 87

చ. లలితుఁడ వౌదు వంచు మొదలన్ జదివించిన దెల్ల నేఁటికిన్
గలిగెను గాళ్ళపైఁ బడినకామినిఁ గాదని వాద వాడలన్
గలముగ నాంధ్రకాళ్ళఁ బడఁగాఁ జదు వున్నదె మాటలేల నన్
సొలపునఁ గూడరా మనసుతీఱఁగఁ జల్లనిమాటలాడరా. 88

క. అల్లుఁడ వైనందులకున్, జెల్లుగ నుపకార మొకటి సేయుము నామే
నెల్లఁ గడుఁ గ్రాఁగుచున్నది, చల్లనినీమేన నొత్తి చల్లార్పు మిఁకన్. 89

గీ. నన్నుఁ దాఁకినపుడె నామేని కాఁకలు, నిన్ను సోఁకు ననుచు నెన్నవలదు
నిన్ను సోఁకఁబోదు నిను మున్ను గూడిన, మందసతులతనువులందుఁ గాక.

చ. ఇపుడు మదీయవాక్యముల కీకొనవో యని డెందమూరకే
తెపతెపఁ గొట్టుకాడెడిఁ బదింబదిగా నిదె చూడు మంచు న
చ్చపలమృగాక్షి లేచి యలసారసలోచను కేలుఁ దమ్మి నం
దపుటురమందు మోపుకొని తల్పు బరాలన మూసి కృష్ణునిన్. 91

ఉ. గొబ్బున శయ్యకున్ దిగిచి గుత్తపుటుబ్బరపుబ్బసిబ్బెపుం
గుబ్బ లురంబునం దలమి క్రమ్ముచు మెచ్చుచు మోవి తేనియల్
జుబ్బనఁ జూఱఁగాఁ గొనుచు సొక్కుచు ముద్దులఁ గొల్లలాడె తి
బ్బిబ్బయి కొంతసేపు చెలి ప్రేమ నదేమనుచున్ వచింపకన్. 92

గీ. అత్త మల్లాడునప్పు డయ్యంబుజాక్షుఁ, డూరకుండుట సరిపోలకుంట గాదు
పరవశత చేత నేమియు బదులు సేయ, మనసులోఁ దోచకుండిన యునికి గాని. 93

సీ. మొదలఁ బుక్కిటివీడె మొసఁగి యెంగిలి గాదె, మంచిదిమ్మనుచు నిప్పించుకొనును
తానె గుబ్బ లురంబు నాని దోసము ద్రొబ్బు, మంచని కేలఁ బట్టించుకొనును
పలుమోపితప్పాయె బదులైనఁ బరిహార, మంచ కెమ్మోవి నొక్కించుకొనును
పరవశయై మ్రొక్కి మఱచితి నేఁ బెద్ద, నంచని మరల మ్రొక్కించుకొనును

గీ. ఒకటి చెలిగోర శౌరి దా నొకటిగోర, గొమరు బ్రాయంపుధన మెల్లఁ గొల్లలాడి
రిద్దఱును దోడుదొంగ లై యింక మరుని, కేళిలంచంబు లిత్తురో యెఱుఁగరాదు.

సీ. కనుబొమల్ ముడివెట్టుకొని నీవు నే నంచు, వరుసవెంబడుల కై నాదులాడి
యాయతంబై నిల్చి యటు కేల నొడ్డుక, విరులబంతులతోడ వ్రేటులాడి
యాయముల్ దాఁకి హా యనినొచ్చి రోషాన, మురళించిగోళ్ళచే నఱకులాడి
కెరలి చేపట్లెనఁ గ్రింది మీఁ దయి పోర, బిగువుతో సందీక పెనఁగి కూడి
బడలి సొక్కుచు సోలుచుఁ బాన్పుమీద, బడుచు లేచుచు మరలఁ బైఁబడుచునుండి
రిద్దఱును గొంతసేపు పెన్నుద్దులగుచు, జిగురువిఱుకానిబిగుదు మాప్టిలసంగ. 95

వ. ఇట్లు పెనంగుచు ననంగసంగరారంభమున నిద్దఱుం జొరక యాగరుధూపధూమంబుల
గుబులుకొను కమ్మకస్తూరితావులం బొనుగువడి కొంతవడిఁ జిత్రరూపంబుల కైవడి
గదలకుండి రంత నగ్గోపికాకాంతునిం గవయుతమకంబున నక్కంబుకంఠి యిట్టట్టు
గొట్టుకాఁడుచు నతఁడు గదిసినఁ గదియనీక యవాంతరలజ్జాభరంబున దాఁపురం
బులు వెట్టుచు నటిట్టు గుట్టునం జిట్టాడి బట్టినం దట్టివైచి యొయ్యనొయ్యనం
బయ్యెదకొంగుఁ దిగిచి యుబికినచనుమిట్టల కట్టకేలకుఁ గేలుసాచినం బట్టీక చిట్టా
డుచు పట్టువిడుపుల చిట్టకంబులను వేగిరింపక యేమఱించి లాలించి కౌఁగిలించినం
గృష్ణుండు గదిమియదుముచు, నుదుటుసిబ్బెంపుటుబ్బు గబ్బిగుబ్బ లురమ్మునం
గ్రుమ్మి సొమ్మసిల హా యని కనుదమ్ములం దేలవైచుచు, మోహంపువగలను
మోము మోమునంజొనుపవచ్చినం దప్పించి యొప్పక యవ్వల నివ్వలఁద్రిప్పియుబ్బిన
యొడలం గొబ్బునం జుబ్బనఁజూఱఁగా వాతెరఁ గ్రోలిన నఱగన్ను వైచుచు బెండు
వడి మునింగి విడువిడు మని విదళించి బదులు తెమ్మని పెదవి మొదలానం బోదివి
యూని నాలుకచేఁ బైపైఁ బెణుకుచు, చూడకుమని డాకేలఁ గ్రేగన్నులం మొగిచి
నలకేలఁ జనుముక్కులు పులిమి బలిమిం దక్కితివని మురుసుక్కనం జొక్కలేర్పడ
నొక్కుచు, మక్కువను గొట్టెఁసోకులం బొక్కిలి నిమిరి యవ్వలఁ దడవఁగడంగినఁ
దడంబడుచు, మెడబలిమితనంబున మోహారంబుగ దేహంబు లాహిరింగొను తెఱంగు
నకుం గలఁగి కన్మొగిచి నగుచు, నఖంబులఁ జెక్కిలి మీటుచు, లెమ్ము లెమ్మని
కమ్మవిల్తునికేళికిం బయికొల్పిన మెలఁకువలం గవకవలు చెవులం దవులం జొనిపి
తనివిదీఱక విడివడక యొడ లెల్లం గలయం గరఁగించితి వేడ నేర్చితి? వవ్వతెమీదిఁ
పరాకునం బడలితి? వలసితి, విదిరా సుఖానందం, బిదిరా వింతచందం, బని
పయ్యెదకొంగునఁ జెమట తెడ నెడం దుడుచుచు, బొమలు ముడుచుచు, నన్నుం
జూడకుమని చివుక్కునం బయికొని యంతకంతకుఁ గందుకంబాడు కైవడిం
దూఁగాడుదు, మఱియునుం బొతరలాడుకూతులం గుల్కుచు, నల్లనల్లన లకుముకి

తెఱంగునం గెరలుచు, నప్పటప్పటికి కాముద్దు లద్దంబునీడలం జూచుచు, నిట్లు సేసెద విది యెట్లుమఱతు రా యని భావవిరహంబువోఁపఁ గొంతవడి నిశ్చలంబుగ నుండి తలయూఁచుచు, రాలుపువ్వులం గ్రమ్మ చెమటయు జాఱుక్రొమ్ముడియు నెఱుంగక యుంపందు వింతపిలుపులం బిలుచుచుఁ గంతుసాయుజ్యంబందు చందంబున దనువు లేకీభావంబుగా నంటుకొన వ్రాలుచుఁ బ్రేమాతిశయంబునం జొక్కుచుఁ, గరంగుచు, నమ్మాధవుండు రాధికాపుంభావసంభోగశృంగారక్రీడానందసాగరంబున మునుంగుచుం, దేలుచుండె నంత.

చ. తెలతెలవాఱెజొచ్చె నలుదిక్కులు విచ్చె శుకీపికావళుల్
కలకలఁ గూయఁజొచ్చె మఱి కంతుఁడు విల్ రతిచేతి కిచ్చెఁ దే
టులరొద హెచ్చె జక్కవకుటుంబము విచ్చె సమీరుఁ డంత శ్రాం
తులకు ముదంబుఁ దెచ్చె మది నొచ్చె విటీవిట చోరకోటికిన్. 97

సీ. మినుకుఁజుక్కల గోటిచెనకు లేదవి కృష్ణ!, యదిగదా నీ వెఱుంగుదువు రాధ!
సొంపుకన్నుల నిద్రమంపు లేదవి కృష్ణ!, యదిగదా నీ వెఱుంగుదువు రాధ!
కెంపువాతెరఁ బచ్చికెంపు లేదవి కృష్ణ!, యదిగదా నీ వెఱుంగుదువు రాధ!
నునుమేనఁ జిఱుగాజునొక్కు లేదవి కృష్ణ!, యదిగదా నీ వెఱుంగుదువు రాధ!

గీ నిన్నమొన్నటివాఁడవు నేఁడు చూడ, నేడ నేర్చితి వీమాట లీవు కృష్ణ!
నాకు నాశ్చర్యమైనది నీకుఁ దెల్పఁ గూడ దదిగదా నీ వెఱుంగుదువు రాధ!

క. అని యొండొరు లిటులాడుచు, దినదినముల్ గలసి యొరులు దెలియకయుండన్
గనుమాటి తిరుగుచుందురు, కనఁబడినన్ వారి బొంకుఁగావింతు రొగిన్. 99

సీ. తనమోవి పంటికొద్దిని జుఱుక్కున నొక్క, గినుకతో విదళించుకొని పెనంగుఁ
బెనగినఁ బోనీక బిగికౌగిటఁ గదింప, విడువిడు మనుచు నల్గడలఁ జూచుఁ
జూపువెంబడి నొకించుక నీవిఁ జేనంట, దుడుకు మానవటంచు వెడలబోవుఁ
బోవుచో నొడిసి వా పోకుమంచు దమింప, నొడిపిమ్మట జంటనుండ వెఱచు

గీ. వెఱచి వెఱవని తెగువచే వెడలమఱచు, మఱచి మఱవని తెలివిచే మనుడఁదలచుఁ
దలఁచి తలఁవనితలపుచే దగులుపడుచు, పడుచుదనమునఁ దిరుగుఁ బైఁబడుచు రాధ

ఉ. కూరిమిఁ గొన్నినాళ్లిటులు గోపసుతుండు చెలంగుచుండి యే
మేర తలంపునంబడెనొ మెల్లన రాధను నిద్రవుచ్చి తా
ర్వారలకెల్లనుం దెలిపి రాతిరి వేకువజామువేళ న
క్రూరుని వెంబడిన్ మథురకుం జని వేడుక నుండె నయ్యెడన్. 101

వ. అనిన నవ్వాలివృత్తాంతంబుఁ జెప్ప మనుటయు.

శా. వీక్షామాత్రఫల ప్రదప్రళయకావేరీ మహాపట్టణా
ధ్యక్షా! శంకరపద్మనాభరఘునాధామాత్య గోపాలకా
దిక్ష్మేమాంకరసోదరాగ్రజపదాత్మీయాఢ్య! వాఙ్మంజరీ
సాక్షాన్నందకుమారపాదయుగ పూజాలబ్ధ భాగ్యోదయా! 103

క. గంధేభగామినీకుచ, గంధాంకితవక్ష! భాగ్యకలితకటాక్షా!
బంధురహయసింధురజయ, బంధురనయకీర్తి! వంశ పావనమూర్తీ! 104

తరల. మధురభాషణ! మంజుభూషణ! మాన్యసజ్జనపోషణా!
కథితపర్తన! కీర్తినర్తన! కాంక్షితాచ్యుతకీర్తనా!
ప్రథితలక్షణ! బంధురక్షణ! భాగ్యదాయకవీక్షణా!
మథితఘోరవిపక్షసార! విమానితస్థిగభారవీ! 105

గద్య. ఇది శ్రీమద్వేణుగోపాల వరప్రసాదలబ్ధ శృంగార కవిత్వవైభవ
వెలిదిండ్ల తిరువేంగళార్యతనూభవ విద్వజ్జనవిధేయ వేంకట
పతినామధేయ ప్రణీతంబైన రాధామాధవ
సంవాదం బను మహాప్రబంధంబునందుఁ
బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు

రాధామాధవసంవాదము

ద్వితీయాశ్వాసము

క. శ్రీమత్సమస్తసద్గుణ, ధామా! రామాభిరామ! తాండవకృష్ణ
స్వామిపదాంబుజదాసా! శ్రీమగదలరామదాస! చిత్రవిలాసా! 1

గీ. అవధరింపుము జనకధరాధిపతికి, మదిని సంతోష మొదవ సన్మౌనితిలకుఁ
డైనశుకయోగి రోమాంచితాంగుఁ డగుచు, నవలికథయెల్ల నిట్లని యానతిచ్చె. 2

చ. అమరఁగఁ గార్యఖడ్గములయందుఁ బరాకయి రాధికామనో
రమణుఁడు కొన్నినాళ్ళు మధురాపురిలో విహరించి యంత భ
ద్రముగ సముద్రమధ్యమున ద్వారకయన్ పురమున్ ఘటించి రా
జ్యమునకు నాథుఁడై సకలసంపద లందుచు నొప్పె నప్పురిన్. 3

క. కులమెల్లను రక్షించెను, దలిదండ్రుల చెఱలు వాపి తాఁ బోషించెన్
భళి! యిఁకఁ దగదె "సుపుత్రః, కులదీపక" యనెడుమాట గోవిందునకున్. 4

ఉ. ఏవగవారు చేరిన సహించి తనంతటివారి, జేయుచున్
దైవము దాత తల్లియును దండ్రియుఁ దానయి ప్రోవఁగా జగ
త్పావనమూర్తి యౌ తనకుఁ బావనమాతను గన్నదేవకీ
దేవినిఁ దన్నుఁగన్నవసుదేవుని నాపదఁబాపి పోచుటల్. 5

మ. పదిరెండేండ్లగుప్రాయమందు నిటు గోపాలుండు భూపాలురన్
మెదలన్ మీఱఁగనీక లోఁగొనుచు రుక్మిణ్యాదులన్ గన్యలన్
బదియార్వేల వివాహమై సగుణరూపబ్రహ్మమై కన్నవి
న్నదిగా దీమహిమం బటంచు ఘను లెన్నంగాఁ జెలంగెన్ మహిన్. 6

క. ఈవగ సమస్తభాగ్యము, కైవసమై నిండియుండఁగా నైఁపక యా
గోవిందుఁడుఁ రాధపయిన్, భావంబిడి కందుఁ గుందు బరవశ మొందున్. 7

క. డాయఁడు వనితామణులన్, మాయం డొకగడియమాత్రమును గను ఱెప్పల్
చేయఁడు చక్కఁగ భోజన, మీయఁడు తనమనసుమర్మ మెవ్వారలకున్. 8

సీ. పెనఁగుకో రుక్మిణి మునువలెనీదుమే, నత్త, లేదని పల్క వలసెనవ్వ
కథదెల్పుమన సత్య గాథ రాదని పల్క, నదిగాక వినవని యసురుసురను
మరుమాట దెల్పు జాంబవతినా నీవల్ల, వింటలేదని నీరు కంటనించు
రతివేళఁ గాళింది నుతియించుచును నాథ, రాయనఁ ద్రైవాలు హా యటంచు

గీ. బలిమిఁ బడఁతులు పైఁబ్రక్కఁ బడెడువేళ, నొడువుమాటలవ్యంగ్యముల్ దడబడుటలు
చదురులును సంధి నేర్పులు వెదకి చూడ, రాధ తలఁపైన మదిగుందు మాధవుండు. 9

చ. పయికొని పువ్వుఁబోండ్ల బహుభంగులఁ బ్రార్థన చేసి వేఁడినం
గయికొనఁడాయె శౌరి తనుఁ గానక రాధిక యెంతయుబ్బసం
బయిపొరలాడునో యనుచు నాత్మను జింతిలు నట్టివారికిన్
దయయొకచోట నుండిన వితావిత యెంతవివేక ముండినన్. 10

చ. ఒకరికిఁ దెల్పరాదనుచు నూరక చింతిలుఁ గొంతసేపు కా
దొకరికిఁ దెల్ప మంచిదని యుద్ధవుతోఁ దెలుపంగఁబోవు నే
నొకరికిఁ దెల్ప రాధ యిటు లొక్కరి కేటికిఁ దెల్పెనంచుఁ దాఁ
దకపికలాడునంచు మదిఁ దాలిమి వీడును వేఁడు దైవముల్. 11

వ. ఇవ్విధంబున బహువ్యథలం బొందుచు నెందునుం బ్రొద్దుపోక దేవకీనందనుండు తన
ప్రాణసఖుండగు నుద్ధవుని కైదండఁగొని మందమంద చరన్మలయపవమానకంపితాభంగ
భంగనటత్కలక్వణితరణిత కలహంసకారండవ ప్రముఖపత్త్రికులగోత్త్రినులపత్త్ర
వాతోద్ధూతాంబుజాతజాత పరాగరాగకషాయిత కషాయకాసార రంగత్తరంగ
కణోద్ధూత జలకణ పరంపరాపరితోషిత మందార మాకంద చందన పిచుమంద
కుందసింధువారతాలహింతాలతమాలమాలతీతక్కోల సాలరసాలజంబుజంబీరఖర్జూర
కరవీరసహకారపున్నాగ నాగవల్లీ మల్లికాపుంజరంజితనికుంజ పుంజమంజులవివిధ
కుసుమ భాసురవాసనాభిరామం బగు నొక్క కేళి కారామంబుఁ జేరి యందు
నింద్రనీలసాంద్ర కుట్టిమప్రాంత ప్రవాళ స్తంభసంభూతకాంతి విభ్రాజితజాత రూప
మయ కుడ్యనిబద్ధ పద్మరాగచ్ఛవిచ్ఛన్న మరకతలాపయుక్తముక్తావితానవిలాస
వాసచతుష్కరాంగణ కాంత శశికాంతశిమయవేదికాతలంబునఁ గూర్చుండి
కొండొకవడి యూరకుండి నలుదిక్కులుం గనుంగొని యుద్ధవుం డాయరమ్మని
యీమర్మం బెన్నఁడేనియు నీవు వినియుందువే యని గోవిందుండు మందహాస
భాసురముఖారవిందుండై యిట్లనియె.

ఉ. ఇద్ధరకెల్ల రాజనయి యెక్కడ లేని ప్రసిద్ధిఁ గాంచి నా
బుద్ధికి నీడు లేదనఁగఁ బొల్పువహించి తలంప నేమిటన్

బుద్ధుఁడె గాక యుంటిఁగద ప్రౌఢతకెల్లను విల్లిగాఁగ నో
యుద్ధవ పిన్ననాటిఁ దగు లోకక్కటి గల్గె జగద్విరుద్ధమై 13

క. పడుచుదనంబున గొల్లల, పడుచులతో నాడునాఁడు పైనిక్ బ్రక్కన్
బడుచున్నందుని చెల్లెలిఁ, బడుచున్ గైకొంటి మోహపడుచున్ వేడ్కన్. 14

గీ. పిన్ననాటనుండి ప్రేమ నెందఱతోడ, గూడలేదు? కూడి వీడలేదు?
దాని మఱతువనిన ధైర్యంబు రాదని, రాధ గాదు ధృతివినోద గాని. 15

ఉ. తల్లికిఁ దండ్రికి కన్నెలకుఁ దమ్ములకున్ దెలుపంగ గాని నా
యుల్లముగుట్టు గోప్య మిపు డుద్ధవ నీకు వచింతు రాధ కే
వల్లభ నంచు రాధమతి యత్తియటంచుఁ బ్రసిద్ధియుండఁగాఁ
జెల్లుగ మాకు నిద్దరకుఁ జేరిక యేగతిఁ గల్గుఁ జెప్పుమా. 16

చ. గపుకముతోడ నొక్కపని గ్రక్కునఁ జేసినచో రహస్యమై
యమరదు మున్నె కొంత గొఱయైయుండి శౌరి స్వతంత్రవాది; వే
దమును మతంబు శాస్త్రమును దైవము లేదని లోకమెంచు; లో
కమున వివేకి లేఁడొకఁడు కాముకధర్మము లూహసేయఁగన్. 17

ఉ. ఆరును మూఱునుం బడియు నా చెలి యేమిటికంటి వేని నే
వీరును వారునుంబలెను వెఱ్ఱిదయన్ వలపింపలేదు శృం
గారరసప్రభావములు కన్నియ నా కుపదేశమీయఁగా
నేరిచినాఁడ దాని విడ నేర్తునె నేర్చిన దైవ మోర్చునే. 18

గీ. చక్కఁదనమెల్ల రాసిగాఁ జక్కఁ ద్రోసి, కమ్మకస్తూరి మేదించి కరఁగఁ బోసి
చేసినాఁడేమొ పరమేష్ఠి చేతివాసి, డాసి మెచ్చఁడె చెలిని సన్యాసియైన. 19

గీ. భూమి రామల మోములపోల్కి యనుచుఁ, దామరల నెంతు రే పట్టి తామరలనె
చెలియ పాదంబులకు సాటి సేయఁగూడ, దవి రాజకరస్పృశ్య మందలేమి. 20

గీ. కమలగర్భంబులఁ దృణంబు గాఁగఁ జూచి, పాలునకు కాహళ లూమునఁ బోవు ననిసఁ
బోలఁ దిజంఘులతో సరిపోల్ప నగునె, జనులమఱుఁగున దాఁగెడివోవల నెందు 21

గీ. ఆకృతికి రంభ యనికదా లోకరూఢి, యెట్టి రంభల నైన నయ్యిందువదన
తోడలనగఁ జాలు ననినచోఁ గడమకేమి, యతివ నెంచంగఁ దరమె బ్రహ్మాదులకును 22

క. ఉన్నవె సాటున లెన్నఁగఁ, గన్నియపిఱుఁదంద మింకఁ గానందంబున్
మన్నను మిన్నను గలిగిన, యన్నాళ్లకు మఱవవచ్చునా చెలిఁ గాఁడా. 23

క. ధరఁ గవులు పక్షపాతము, గరచింతురదేమొ కాని కతులకు సగులా
కరులును; గిరులును సరులా, గురుకుచముల; కెఱుఁగలేరు గుణసామ్యంబుల్. 24

క. వచియించను రచియించను, బచరించ గణించఁ బంచబాణునితరమా
కచమేచకచకచకరుచి, కుచలికుచముకిచిలికుచముచకేతగుటన్. 25

ఆ. క్రోల బుద్ధిగొల్పు కొమ్మవా తెరతోడఁ, బండియున్న దొండపండు సరియె?
చేరఁ జేసికన్ను లారసి యనుమంత, తమ్మి రేక లనఁగ ధర్మమగునె. 26

క. కోమలిమోమున కాహిమ, ధాముఁడు సరిగాఁడటన్నఁ దామర సమమా
తామర సమమానప్పుడు, తామరసము గాక తనయథాస్థితి నున్నన్. 27

క. ఏయెడ నఖశిఖవర్ణన, సేయంగా నొక్కరివశమె; శేషుఁడు రాధన్
బాయక వేణినెపంబై, వేయేట్లకిఁ దెలియలేక వ్రేలుచునుండున్. 28

క. అనఘువెూ మాకనుఁగవ,యానదు మామోవితీరు నాచనుఁగవని
క్కానడగు ల్కాతోడత. ళ్కానీటును మఱవవచ్చునా చెలికాఁడా. 29

సీ. అల్లుఁడా రమ్మని యలరించు నొకవేళ, హాయలంగాఁ గై సేయు నొక్కవేళ
దుడుకుచేసినను బుద్ధులు దెల్పు నొకవేళ, ముక్కవ ముద్దిచ్చు నొక్కవేళ
కన్నెలతో నాడ గద్దించు నొకవేళ, నొంటిగాఁ జదివించు నొక్కవేళ
తచ్చనమాటలఁ దర్కించు నొకవేళ, నూరకె నవ్వించు నొక్కవేళ
గీ. వలచు నొకవేళ నొకవేళ వద్దఁజేరఁ, బలుకు నొకవేళ నొకవేళఁ బల్కకుండుఁ
బెనఁగు నొకవేళ నొకవేళఁ బ్రేమఁ గలియు, నలుగు నొకవేళ నొకవేళ నాదరించు 30

క. ఆనాతిమనసుమర్మము, లే నెఱుఁగుదు నాడుమర్మ మెఱుఁగునురాధా
మానవతి లోకు లెవ్వరుఁ, గానరు మామనసుమర్మకర్మము లరయన్. 31

చ. తననును గోటితాఁకులకుఁ దాళిన నెవ్వతెపైఁ బరాకు నీ
కని యొకకిన్కఁ దెచ్చుకొని యవ్వలిమోముయి మోడిసేయుఁ గా
దనివిదళించినన్ నయిపదాయనె నేఁడని చిన్నవోవు రెం
తనివచియింతుఁ గంచుపద నాచెలినెమ్మన మెంచ నుద్ధవా. 32

చ. సికనునుగొళ్ల దువ్వుచును జెక్కిలి నొక్కుచు నేమియే నొకా
నొకకథ బూతుగాఁ దెలుప నూఁకొని కేను బరాకుగాఁ, బకా
పక నగి యేలరా విఁవు పాపఁడ! యింతనె యింతవింతయే
రక మనుముచ్చటల్ మఱపురా విఁక రాధిక నెట్లువాయుదున్. 33

శా. రారా కృష్ణుఁడ. రాఁగదోయి వరదా, రావయ్య గోపాలకా,
యేరా చుంబన మీఁగదోయిఁ యధరం బీవయ్య నీయాగడం
బేరా, కోప మదేలనోయిఁ యలిగే వేమయ్య, మాటాడరా,
“రారా ర” మ్మనిపిల్చు, నెట్లుమఱతున్ రాధావధూటీమణిన్. 34

ఉ. చక్కని రూపుతోఁ గలికి జగ్గున నిల్చినయట్ల నిల్చి తా
నిక్కము గాఁగ నన్నుఁ గగణించుచుఁ జూచినయట్ల చూచి తాఁ
బక్కున నవ్వినట్ల నగి పైకొనఁగా గమకించినట్ల నల్
దిక్కులఁ గానరయ్యెడి మదిం దిగులయ్యెడిఁ దెల్పఁబోయినన్. 35

క. ఆ కామిని యటు నే నిటు, "కాకః కాకః పికః పిక" యటన్న విధం
బై కవఁబాయఁగ వలసెఁ బ, రాకా నావంకఁ జూడరా చెలికాఁడా. 36

గీ. ఇఁక నశక్తునికీతిని నేఁ దపింప, నొకఁడు కరుణింపనున్నాఁడె యుర్విలోన
మనము వేకువ వ్రేపల్లెదనుకఁ బోవ వలయు నీవును బైనమై నిలువు మనిన. 37

క. ఇది మంచి దనుచు నుద్ధవుఁ, డెదఁ బొదలుచు మాట నుబ్బనియ్యక యంతన్
బోవలె నట రుక్మిణీమణి, యెదుటం బడుచులయెలంగు లొగివినఁబడఁగన్. 38

క. మనమాటలు వినరుగదా, యని కొంకుచుఁ గృష్ణుఁ డుద్ధవా చూచితివే
యినుఁ డస్తమించువైఖరి. మనలం గని డాఁగఁబోవు మహిమ చెలంగన్. 39

క. దిగవిడిచి లోకబాంధవ, తెగవే నీవేఁగ మనకుఁ దానిది మేలా
పగలారెను ననుచుఁ బద్మిని, మొగిచినకే లనఁగఁ బద్మములు ముకుళించెన్. 40

చ. పొడుచుటయాదిగా దనుజపుంజములం దెగటార్చి యార్చి తా
వడిఁ జరమాగ దానవుని పైఁబడి నాతపనుండు గ్రుంక వెం
బడి జగమెల్లనున్ బొడువఁ బైకొను చీఁకటిసోఁకుమూఁక చే
నదరుతుపాకి త్రాటికొడియగ్గి యనం బొడసూపెఁ దారకల్. 41

క. మడిగొన్న కటికిచీఁకటి, కెడచూపక దీపకళిక లింట్లఁ జెలంగెన్
వడిఁ దేంట్ల నంటనీయక, పొడసూపినకనకముకుళములనగ మిగులన్. 42

వ. అని యివ్విధంబున నవ్వనజనాభుండు గొన్నిప్రొద్దుపోకమాట లాడుచు, బెండ్లి
చవికలోనికిఁ జని యుద్ధవునిం బనిచి రుక్మిణీకేళికా గృహంబునకుం బోయి తడను
గుణప్రియభాషణంబుల సంతోషంబు సేయుచుఁ దవపయనంబునకు నుపాయంబు
గానక నెపంబు వెదకుచు మనంబున ఘనంబగు పరితాపంబునఁ బొరలుచుండె నంత
నక్కడ. 43

క. తను విదురిఁబుచ్చి వేకువ, వనరుహనయనుండు చనినవార్త చిలుకచే
వెనుకన్ విని యారాధిక, ఘనతరశోకాబ్ధి మునిఁగి కళకళపడుచున్. 44

సీ. ఒకరిఁ బిల్వఁగఁబోయి యొకరిపేరునఁ బిల్చు, నమ్మచెల్ల ! యటంచు నూరిఁ దలంచు
నొకటిఁజూడఁగఁబోయి యొకటిఁదప్పక చూచుఁ, దప్పుగాయిదియంచుఁ దనుగణించు

నొకటి సేయఁగఁబోయి యొకప్రయత్నము సేయు, మంచిదానటంచు మదిఁ దలంచు
నొకటి పల్కఁగఁబోయి యొకటి యేమేఁ బల్కు, మోసమాయెనటంచు మోము వంచు

గీ. మారు నిందించునదె తోఁచె శౌరియంచు, బయలు గబళించుఁ బలవించుఁ బల్కరించు
నిజము గాదంచుఁ గన్నుల నీరునించుఁ, గలకలను నుంచుఁ గలయించుఁ గలవరించు. 45

గీ. బయలు వెదలంగఁ జాలదు భయము చేత, విముడుకొని యుండఁజాలదు భ్రమము చేతఁ
గలికి యపుడోదమునఁ బడ్డ కరిణి కరణిఁ, నొత్రుపడి కొట్టుకాడును బ్రొక్కులాడు. 46

సీ. మధుకైటభారాతి మధురవాచారీతి, నొంటిగాఁ జింతించు నొక్కవేళ
హాటకాంబరధారి యదె వచ్చె నని చేరి, యున్నట్లు బయలాను నొక్కవేళ
పాథోధిశాయిపైఁ బదము పాడఁగఁబోయి, యూరకే నోరాఁగు నొక్కవేళ
మనమునఁ బెనఁగొన్న మర్మకర్మములకు, నడుకుచు వెతనొందు నొక్కవేళ

గీ. దిక్కులేదని విధిమూలు నొక్కవేళ, మ్రొక్కి దయఁజూడుమని వేఁడు నొక్కవేళ
నోయదూద్వహ యని చీరు నొక్కవేళఁ, దా మదకలంగి రాధికాకోమలాంగి. 47

గీ. మఱియు నొకయింత శయ్యపై మఱవు లేక, బాధపడి రాధ తడఁబడి బడలి నిల్చి
పిల్చి హోయంచుఁ దాఁ బ్రలాపింపఁదొడఁగెఁ, గృష్ణు వటుకూర్చి చెక్కునఁ గేలు చేర్చి 48

క. హా కృష్ణ ! హా యదూద్వహ !, హా కేశవ ! హా ముకుంద ! హా గోవిందా !
హా కమలనయన ! హా హరి !, హా కమలాహృదయలోల ! హా గోపాలా ! 49

మ. నిను నాదైవముగా మదిం దలఁతు నీనిద్దంపు నెమ్మోము నీ
గొనబుం జెక్కులు నీసుధాధరము నీగోమైన నెమ్మోమునుం
గని యుప్పొంగుచు నాతపఃఫలముగాఁ గైకొందు నేఁ దయ్యరో
నను నేలా గడఁ బాయఁజాలితివి కృష్ణా ! యెంత నిర్మోహివో. 50

మ. ఒకనాఁ డించుక చూడకున్న నిను నాఁ డూరెల్ల నేనేమొ కం
టికి నిస్సారముగాఁ గనంబడు ; నా డెందంబు నిన్ జూచినం
దుకె ముల్లోకముఁ దానె యేలుగతి నెందున్ సంతసంబందు ; నేఁ
డకటా యేమియు లేక నీవు ననుఁ గృష్ణా ! యింత గాఁ జేయుదే. 51

ఉ. అక్కట యెన్ని ముచ్చటల కాసపడుంటి మనంబులోనఁ దా
నొక్కటి యెంచ దైవ మదియొక్కటి యెంచుట సత్యమాయె ; నీ
యక్కునఁ జెక్కుఁ జేర్చుకొననైతిని నాకిది మోసమాయె న
న్నిక్కము పాయకుందువని నిన్నెదనమ్మితిరా మనోహరా. 52

చ. కదియక నీమవారివలెఁ గన్నులఁ జూచినవేళఁ గొంకనే
పది యిది ప్రొద్దుపోకలవిహారము సల్పిన నింత రాదుగా
మొదలనె దూర మెంచవలె మోసము వచ్చెఁ గేమి సేతు హా
మది మదినుండి యేల నిను మాలిమిచేసితి జీవితేశ్వరా. 53

క. ఆసించి నీవు చేసిన, బాసల కే నమ్మియున్న పసిగోల నయో
దోష మన కింతిలో మది, రోసితి వింతటిదయాపరుండవొ కృష్ణా. 54

చ. అని విలపించి నీవు విడనాడిన నెవ్వరిదాననంచుఁ గా
మిని మొగమందు చేల యిడి మెల్లనె యేడ్చెను వెక్కి వెక్కి వా
ల్గనుఁగవ వెచ్చనీరు చిఱుకాలువలై యయికంటి నిక్కుచ
న్గోనలను జాఱఁగా మెయి గగుర్పొడువన్ మది తాల్మివీడఁగన్. 55

గీ. అంతఁ బెంపుడుచిల్క యయ్యతివఁ జేరి, యక్క యదియేమిచేసెద వళుకుదీరి
చెలులు వినియెద రెందుకే చింతఁగుంద, వలదు కృష్ణునిపదమాన నిలుపు మనిన. 56

క. కనువిచ్చి చూచి రాధిక, తనువేఁడెడుచిలుకతోడఁ దా నిట్లనియెన్.
వినవే చిలుకా కృష్ణుఁడు, తనునొల్లని వెనుక నాదుతను వేమిటికే. 57

క. ఇల్లేటికి మగఁ డేటికిఁ, ద ల్లేటికిఁ దండ్రి యేల ధన మేటికి నా
యల్లునిరూపము కన్నులం, జల్లనఁగాఁ జూడఁగనినఁ జాలదె చిలుకా. 58

చ. కల్లరి గాఁడు లోనెనరు గల్గినవాఁ డదిగాక వావి మే
నల్లుఁడు రూపవంతుడు మహాగుణశాలియటంచు నమ్మి నా
తల్లిని దండ్రినిన్ మగని దమ్ముల నన్నల రోసి తన్ను నే
నుల్లములోన దేవు డనియున్నది కీరమ నీ వెఱుంగవే. 59

ఉ. వీథులలోన లేవగవు వెన్నెల చల్లఁగఁగాయఁ బూర్ణచం
ద్రోదయమైనరీతిఁ గళలూనినవాని మొగం బెగాదిగ
న్నాదిగులెల్లఁ దీఱఁ గని నాదిగదా తనుభాగ్య మూర నా
మీఁదను స్వామి కెంతదయ మేలుభళా యనుకొందుఁ గీరమా. 60

గీ. చందురునిజూచి సంతోష మందులీల, జూచి పొంగుదు హరి నది చూడలేక
యమ్మలక్కలు మిన్నక యాడుకొందు, రేల కొఱయైతి నిందుల నేమిగంటి. 61

చ. చలమున మచ్చుచల్లిన నిజాలమునున్ దయవాఁడటంచు నే
వలచితిఁ గేతకీకుసుమవాసనకై భ్రమనొంది తేనెలో

వలఁ గలఁచుచు నాసఁగొని పైఁబడఁ బుష్పాడి రెండుకన్నులం
దోలిసిన లేవలేక పడుతుమ్మెదతో సరియైతిఁ గీరమా. 62

చ. మది మఱిసుండలేక బతిమాలిన నామది నాఁడిఁ గొందునో,
కొరవలఁ గాఁగ నాడుకొను గుంపుల నందునో, యింత కోర్చి నా
బ్రదుకున కందునో, వెతలఁ బాల్పడజేసిన బ్రహ్మనందునో,
యది యిది యేల నావలపు లాఁడిఁ బెట్టిన శౌరి నందునో. 63

ఉ. ఎన్నిటికంచు నేవగతు నిప్పుడు నాతలవ్రాఁత యేమి గా
నున్నదొ యింతఁ జింతపడ నోర్చినదానికి నెంతచందఁ గా
నున్నదొ కానిపోనితగు లూనిననామది కేమిసేతుఁ గా
నున్నది కానపోవ దని యందునె యుండదు నెమ్మనం బిఁకన్. 64

మ. అనుకోరాదని కాక యోచిలుక! నా కాశౌరి యూరెల్ల పో
యిను కాలంబున నేఫలంబొసఁగి యన్యాధీనతం జెంది నేఁ
డనుఁ బ్రార్థించిన కొద్దిఁ దాబిగియ నంతం జింత నంతంతే యిం
తనఁ గారానివిరాళిపాలుపడి లోనైయుంటి నన్నింటికిన్. 65

తే. నేఁడైన వానియాసల, పోఁడిమి విడనాడి నేను పాలిసెదనన్న
వాఁడి చెడినాఁడు మారుం, డాఁగ నితని కేల పువ్వుటమ్ములు విండ్లున్. 66

చ. అనుచు ననంగునింగుతెచ్చి యంగనలన్ మము నొంపఁ గాని పెం
పనుగొలఁ గావు నీయొడలు భస్మముగా మగవారిఁ జేరనుం
జైనఁ గలావె లావుగలచిల్కగుఱాని బిరానఁ జేరి సి
గ్గున బ్రతుకందలంపు మదిగో యిఁక నెన్నకు బంటుపంతముల్. 67

క. దమయంతి రామునింతిని, బ్రమయించినరీతి పట్టిభ్రాంతిని నన్నుం
దమి ముంచకు మరు లెంచకు, కమిలించకు పువ్వుటమ్ముఁ గుదిలించ కెదన్. 69

గీ. అని యనంగుఁడ వీవు నిన్నడఁగ నేమి, నేమిరీతిని నెలనోఁచె నింగి నిందు
నిందుఁ బగఁజూడుము నని మళ్ళి తీవు గాక, కాఁక నను ముంచలేవని కలికి యనియె.

సీ. పశ్చిమాచలము పైఁబడిఁ మళ్ళి బ్రతుకుదే, లలిఁజూపు నింద్రజాలంబు గాక
యిలఁ జకోరములు వెన్నెలఁ గ్రోలి నెగడుదే, వగఁజూపు కరలాఘవంబు గాక
వినవిన మొకవింతతీరు గాఁ దోఁచెదే, వెడచూపు బహురూపవిద్య గాక
రాహువు మ్రింగఁ గోఱలు సోఁకి వెడలుదే, వెడవెడఁజూపు గారడము గాక

గీ. కల్లనై యున్న జగమెల్లఁ దెల్లఁజేసి, భ్రమలముంతువె కనుకట్టుబలిమిగాక
కాక యేపాటి నిజరీతి ఘనుడవైతి, నేఁడు గావోరి నీవారి నీరజారి. 70

ఉ. ఆననవింటివాని మది నల్లని గానెఱనమ్మి నావు; లో
కానఁ గుమారుఁడుఁ జనకుకై వడి నాగద; మేనమామగం
డానజనించినాఁడని వినంబడెఁ దండ్రిని మించినాడు ద్రో
హానకు నింకనైనను మృగాంక మృగాంకునిఁ జేరు మూరకన్. 71

క. కాదేని నీదువెన్నెల, వేదన నామీఁద జూపి విను ప్రాణములన్
లేదనిపించును పంతము, లేదా యల్లునికిఁ దోడు తే లెమ్మ వడిన్. 72

వ. అని యారాధావధూతిలకంబు తలపెంపుడు చిలుకం జేర్కొని.

చ. ననవిలుకాఁడు బోయ; నెల నా కలదాయ; యిదేల పీరిబా
ధను బడఁజాల; జాణవుగదా చిలుకా, యొకగాథ లేదుగా
యన "విను సన్నుతాంగి తెలియంగ ననంగ ననంగ నొక్కరా"
జన విని యంతఁ గేల జెవు లల్లన మూయును నీశ్వరా యనున్.

క. ఇవ్వగల రాధికామణి, నెవ్వగలం బొగులఁజిలుక నేర్పునఁ బలికెన్
జవ్వని మాగోపాలుని, నవ్వుచు నేఁ దోడితెత్తు నన్నుంచవుగా. 57

గీ. ఆయువాలలాయెఁ గృష్ణుఁ డందరిగి యిపుడు, సకియ నాకున్నె పిలిచిన జాలఁగాని
త్రిమసి వెదకెదుగాక నీపతిమనంబు, కదలకున్నది నీచెంతఁ గంటినేను. 76

వ. అనినవిని నవ్వి యవ్విలాసినీతిలకం బిట్లనియె.

చ. వలచినవారు లేరో; పరివారలలో ననుబాటు గాఁగ నా
వలెఁ జరియించిరే; యొకరివంతుల కేట్రికి బోవ. దాత నా
తలనిటు వ్రాయఁగావలెనె; దైవము దూఱఁగ నాయమానె; నేఁ
దొలిమెయి నేమినోము లెటునోచితినో యిదిగంటి నిమ్మెయిన్. 78

ఉ. కంటికి నిద్రరాదు చిలుకా! కలకాలము వేగఁజాల నీ
వంటియనుంగుఁ గల్గి తగవా మగవారలఁ బాసియుండ నే
నొంటిగ నుండి నిన్నుపనోప; నయో యిటు లేల జాగు; నీ
వెంటనె జంట చేసికొనవే; పదవే వనమాలిపాలికినా, 79

క. నీవుం గలిగిన చెక్కులు, నా కమరకపోయెఁగాక; నా కబ్బినచోఁ
బైకగని యిందిరారమ, ణికాంతునిఁ బొమ్మమీఁద నిలువనె చిలుకా! 80

క. పొమ్మనవలె; వన్నెయొడఁ, బొమ్మనవలె; నీవు పోయి పురుషోత్తముతో
రమ్మనవలె; దేహమునీ, సొమ్మనవలె; విడువవలదు సుమ్మనవలయున్. 81

మ. తను భోగింతుఁ, దను న్వరింతు ననుచింతం గాదు నో యింక నా
పని నాకేటికి; సిగ్గుఁజేర తొలుతన్ బ్రాయిండి యిల్లాలిఁ గా
పురముగాఁ జేసి తుదిన్ ద్యజించి తిరుగే పుణ్యాత్ములం జూచినం
తనె చాలున్ ఫల; మీశ్వరేచ్ఛ యెటులైనం గాని యామీఁదటన్.

మ. తన కేరుం దనపల్కులుం దనవగల్ తానాయెడం జేయుమ
న్ననయు న్నెమ్మది నాఁటియున్న దిఁక మానంజాలఁ జింతాభరం
బున డెందంబున కొక్కటన్ విరసమున్ బుట్టించి పోఁ గాని ర
మ్మనవే యొల్లనివాని కేల యితరవ్యాపారచాతుర్యముల్.

ఉ. ఇంగితమెల్లనుం దెలియు నెంతయు జాణవు నీవు; నీవచ
స్సంగతి యేరికిం గలదె; సన్నుతిగా దిది శౌరి నేను ను
ప్పొంగుచుఁ గూడినప్పటికిఁ బొల్పుగఁ దోఁచును నిన్ను మెచ్చఁగా
బంగరుచిల్క; నిన్నిపుడు పల్కఁగ నేర్తునె వేదపల్కులన్. 84

గీ. అనుచుఁ దన చేతివ్రాలఁ బద్యములు రెండు, వడిగ లిఖియించి ఱెక్కలనడుమ నునిచి
చిల్క! నే నేమి చెప్ప నీచిత్తమింకను, దనదుభాగ్యము పోయి రమ్మనుచు నంప. 85

క. గగనమున కెగసి మధురా, నగరముఁ గని యచటఁ గమలనాభుఁడు లేమిన్
దగఁ దెలిసి ద్వారకాపురి, డిగి యచ్చటిపగరు సొచ్చి డెందం బలరన్. 86

క. తమకమున భోజకన్యయుఁ, గమలాక్షుఁడుఁ బడుకటింటఁ గవగొనియుండన్
సమయము గాదని యచ్చట, నమరినచిలుకలను గూడి యాడుచు నుండెన్. 87

వ. అంత. 88

మ. తళుకుంబంతపుఁ జెక్కడంపుఁబనినిద్రాజాళువాకీలుబొ
మ్మల నల్వంకల మాడికంపునడగుమ్మల్ గాఁ బనుల్ సేయఁగాఁ
గులుకుంబచ్చలకోళ్లమంచముపయిన్ గోపాలుఁ డారుక్మిణీ
లలనారత్నముతోడఁ గూడి పొలయల్కన్ మార్కొంగం బానెడన్.

మ. చిలుకం జూచి బిరాన లేచి నగుచున్ జేసాచి రా రమ్మను
ద్దులగారాబుమిటారిచిల్క యన నెంతో వేగఁ బాదాంబుజం
బులపై వ్రాలఁగ గేలిపైఁ దిగిచి యింపుల్ గుల్క ముద్దిచ్చి ఱె
క్కలఁ జక్కంబడదువ్వుచు న్నిజదృఢాంకంబందు లాలించుచున్. 90

క. నందయశోదలు పరమానందంబున నున్నవారె? నన్ దలఁచెదరే
యందలిమనవారందఱు?, గొందఱు నన్నెపుడు దూఱుకొందురె కిచుకా? 91

ఆ. పిన్ననాఁటనుండి నిన్నుఁ బ్రాణంబుగాఁ, బెంచుకొన్న రాధ యించుకంత
తడవు వీడఁజాల దెడఁబాసి వచ్చుటఁ, జింతసేయు నేమొ వింత కలదు. 92

క. అని వనజాయతలోచనుఁ, డన విని యింతంతగాని యానందముతో
నెన రింత లేకయుండినఁ, జన నగునే యనుచు మదిని సంభ్రమ మొప్పన్. 93

ఉ. ఓసుగుణాభిరామ పురుషోత్తమ దేవరవారు పూర్ణసిం
హాసనపట్టభద్రబిరుదాంకమహోన్నతులై భవత్పద
వ్యాసలసత్కిరీటవసుధాధిపకన్యక లూడిగంబు లా
సాసలఁ జేయనుంటఁ గనినంతను వింత మదేమి కల్గెడిన్. 94

ఉ. అన్నియు నుద్ధరించెదనటంచు నటించినదాని కేమిపో
యె న్నెల కొక్కసారి మొగ మించుక చూపినఁ జాలు నేల యీ
యెన్నిక లంచుఁ గొందఱు నిజేచ్ఛల దూఱుటదక్క నెవ్వరున్
ని న్నొకపాటివాఁడని గణించెదరే యదువంశభూషణా. 95

వ. అని పలికిన. 96

క. ఇమ్మాటలు మఱి మఱి విన, ముమ్మరమై తనదు చెవికి ములుకులు గాఁగా
ముమ్మడి నలుమడి కోపము నెమ్మదిలో బొడమ రుక్మిణీమణి యంతన్. 97

ఉ. జాఱినకొప్పుతో జెవికి జాఱినపాపటబొట్టుతో దిగం
జాఱినపైటతో నొఱగజాఱిననీవికతో నొకింతగా
జాఱినసొమ్ముతో జెమట జాఱినకస్తురిబొట్టుతో ముడిం
జాఱినపూలతో నొడలు జగ్గుమనన్ వడి లేచి డిగ్గునన్. 98

గీ. లేచి తనబోంట్లమీదను లేనికోప, ముంచి గుప్పించి పిలిచి గద్దించుకొనుచు
సైగగా బోవ దన కది సైగ గాఁగ, శౌరి ముసిముసినగవుతో నూరకుండె. 99

గీ. చిలుకకడ జూచి నీకేల చిన్నవోవ?, నెంత లేదిది; నీకు బనేమి; యొకరి
ప్రకృతి గావని మాన్పంగ నొకరివశమె?, చెలియ యేమనె నవ్వాల దెలుపు మనిన. 100

చ. చెలియ కికేమియున్నవి విశేషము లయ్యెడ నెన్న మాటికిన్
దెలుపగ వేసటయ్యె జెలిచేనత జూచిన గృష్ణ కృష్ణ; యా
పొలతుక యేమిభాగ్యములు పొందెడినో తెలియంగరాదు; వే
ద్కలగనిదైననీదుసముఖంబున దెల్పగరాదు తద్వ్యథల్. 101

మ. మదనమోహనంబ్రమునిరీతి నేమినినివక్ ; కందోయిఁ దా నేమిగ
న్నన్ ; నెవ్వేమున నేమిసోఁకినను ; కృష్ణా ! దేవకీనందనా !
యారిపల్కన్ ; జెల్రెపేమ నేమనుదు నావా ! మోహా మోహాహ్హా ; నె
మ్మనవారాక ; వికార మందఁదిరా మందారపుష్పాకృతిన్. 102

క. అపరాతి చేతఁ జెరిఁగిన, పాపంబున వాదుపల్కు ప్రత్యక్షము గా
నోపకయున నీసేవలు, ప్రాపించుటఁ గొంతకొంత పాటింపఁదగున్. 103

ఉ. ఘనకుచపాళి పాళి నినుఁ గస్తురిచేఁ గొనగోట వ్రాసి యి
య్యానువుగ నెన్నఁ డుందు నకటా యనుచున్ దలపోసి పోసి వె
చ్చనికనుసీరు పై పయిని జాఱఁగఁ బులకంబుల నాని చేతులు
న్న్నన విదళించి యెంతఘనమాయెను జీవమటంచుఁ జింతిలున్. 104

క. ఇక్కమ్మలోన నేమో, గ్రక్కునఁ దా వ్రాసి యొసఁగెఁ గైకొను మనుచున్
జెక్కుల నుంచినపత్త్రిక, ముక్కున నెడలించి శౌరిముంగల నిడియెన్. 105

క. పురుషోత్తముఁ డాపత్త్రిక, నిరుకేల నహించి మొదల నీయ వటంచున్
మురియుచు గన్నులనొత్తుచుఁ, దఱచుగ దలయూఁచి చదివె దానిట్లనుచున్. 106

ఉ. సకలగుణాభిరాముఁ డగుశౌరికి రాధ నమస్కరించి మి
న్నక యొకవిన్నపంబు ; నిను నమ్మినవన్నియునున్ ఫలించె న
త్తకు మగఁ డల్లుఁ డంచును వితావిత తేరకుఁ జేర పట్టియా
డిక లివి యేల నాకు నెగడెన్ నడి మాన్పుము మేలు నీకగున్. 107

వ. అని చదువుకొని తద్భావంబులు పలుదెఱంగులం బరికించి వాత్సల్యంబును ముగ్ధ
తనమును ప్రౌఢతనమును వ్యంగ్యంబుగఁ దోఁప వింతయుఁ జింతయు దొంతరగా
నంతరంగంబునఁ గదురఁ గొంతవడి యూరకుండి యవ్వలం గనుంగొని యందు. 108

క. ... ...నిను మది మఱవను
... ...నను నెవరు మఱచి కినియకు నాపై
... ...కనికర ముంచర
... ...యని తలఁచినపుడె యెనసెద ననరా. 109

(ఇది గుప్తచతుష్పాదకందము.)

వ. అని చదువుకొని యది గణబద్ధం బయ్యును బద్యంబు గానివిధం బేమి యని యూ
హించి యస్త్నామంబు ముందువెనుకల రచియించి పరిత్యాగలోభంబున మన్నా

మంబులు వ్రాయక మనంబునఁ దలంచుకొన నంచుకొనియెనని తానె పొసఁగించి
యవియే నాలుగు విధంబుల నిట్లనుచుఁ జదివె. 110

క. కృష్ణా నిను మది మఱవను, కృష్ణా నను నెనరు మఱచి కినియకు నాపైఁ
గృష్ణా కనికర ముంచగ, కృష్ణా యని తలఁచినపుడె యొనసెద ననరా. 111

క. కృష్ణా కనికర ముంచర, కృష్ణా యని తలఁచినపుడె యొనసెద ననరా
కృష్ణా నిను మది మఱవను, కృష్ణా నను నెనరుమఱచి కినియకు నాపై. 112

క. నిను మది మఱవను కృష్ణా, నను నెనరుమఱచి కినియకు నాపైఁ గృష్ణా
కనికర ముంచర కృష్ణా, యని తలఁచినపుడె యొనసెద ననరా కృష్ణా. 113

క. కనికర ముంచర కృష్ణా, యని తలఁచినపుడె యొనసెద ననరా కృష్ణా
నిను మది మఱవను కృష్ణా, నను నెనరుమఱచి కినియకు నాపైఁ గృష్ణా. 114

క. అని రచనఁ బొగడి కృష్ణుఁడు, మనమున సంతోష మంది మక్కువఁ జిలుకన్
గనుఁగొని ప్రక్కనఁ జను మిఁక, వనువుగ నే తెపె వత్తు నని తెల్పవలెన్. 115

గీ. మొదలఁ బదివేలనేరము ల్మోచియున్న, నేను నేఁ డింక నేమన్న నిక్కమగునె
రాధతోఁ దెల్పు మొకమాట "రమణి తెపె
నీదుపదమాన వచ్చెద నిజ" మటంచు. 116

క. అని మారుకమ్మ యొసఁగిన, వినయంబునఁ గొని శుకంబు వినువీథి వడిన్
జనుదెంచెను ప్రేపల్లెకు, మునుపట్టితనపక్షపాతమును గనుపింపన్. 117

గీ. వచ్చుచిలుకఁ జూచి వనిత దిగ్గున లేచి, బార చాచి తిగిచి గారవించి
పోయినట్టిపనులు కాయె పండో యన్నఁ, బండుపండు తెపు పండు గనిన. 118

క. ఇంత మొగ మంత చేసుక, యంతింతనరాని నిస్తులానందముతోఁ
గొంతవడి యూరకుండి త, నంతనె రాచిల్కఁ జూచి యంగన వల్కెన్. 119

ఉ. కంటివె కన్నులార నవకంతునిరూపము ; వీనులారఁగా
వింటివె వానిమాట ; లోకవెంబడి నైనను నన్ దలంచునా ;
యంటివె కృష్ణ కృష్ణ యని ; హా శుకమా ! పొసఁగంటి నీవు మా
వంటియదృష్టహీనులకు వానిగనుంగొనుభాగ్య మబ్బునే ? 120

క. ఉన్నాఁడా గోపాలుఁడు ?, విన్నాఁడా నీదుమాట ? వేడుక వచ్చె
నన్నాఁడా నీతోడను ?, మన్నాఁడా యేదనైన మక్కువతోడన్ ? 121

ఉ. ఏమనె నేమిపల్కె నిను నేమనిపంపెను నన్ను దూఱెనో
రామనెనో పరాకిడెనొ రాజులయేలిక కృష్ణమూర్తి నా

స్వామి ముకుందుఁ డచ్యుతుఁడు వారిజనాభుఁడు శేషశాయి న
న్నేమనె ; నేమి చెప్పుమనె ; నేమని పంపెను ; నిన్ను నేమనెన్. 122

క. అదియుండె నేను వ్రాసిన, పదపద్యములెల్లఁ జదివి భావముఁ గనెనా
బదు లేమి పంపెఁ డెన్నని, పొదలుచు నాలేఖఁ గొనుచుఁ బొలఁతుక నగుచున్. 123

క. పత్త్రికల వ్రాయు జాణకుఁ, బత్త్రికలను వ్రాయు టేమిప్రౌఢి యటంచున్
బత్త్రికఁ జనుగవపై నిడి. పత్త్రార్థము సొమ్ముఁ దెమ్మ పత్రిక యనుచున్. 124

ఆ. చిలుకతోడఁ గొంతసేపు మాటాడుచు, మొదలుకొనినచోటె మొదలుగాఁ గ
నాల్గుచరణములును నాలుగువిధములై, తనరుపద్య మిట్టులనుచుఁ జదివె. 125

క. తలఁచినఁ గలసెన రాధా, తల పసుమరుశరములనుఁ దలఁకక రాధా
సెల వీకఁ దలఁపకు రాధా, కలచిలుకలపలుకులను గలఁగకు రాధా! 126

వ. అని చదువుకొని తచ్చాతుర్యంబునకు మెచ్చుచు నీపాటికటాక్షంబున్న దే యశోదా
గర్భరత్నాకరరాకాసుధాకరుఁడు కని తనపెంపుడు చిలుకను బ్రియంబుదొలఁక
దువ్వుచు నీవల్ల నుల్లం బీపాటిచల్లఁదనంబున నుల్లసిల్లె. శుకకులరత్నాకరరాకా
సుధాకరా! ద్వారకాపురం బెక్కడ నుండె నందలి వింత లేచందంబున నుండె నందు
గోవిందుం డేయందంబునఁ గొలువై యుండె నంతయుఁ దెలియఁ బలుకవలయు
ననిన రాధికావధూతిలకంబునకు ముద్దుచిలుక యిట్లనియె. 127

సీ. అష్టదిక్పరిచుంబితాభ్రంకషవిచిత్ర, గోపురం బలద్వారకాపురంబు
మహీపదాంభోజాతమణిమయమనోజ్ఞీయ, నూపురం బలద్వారకాపురంబు
సకలవై భవభోగసరణీపరాజిత, గోపురం బలద్వారకాపురంబు
కమలాంబకునిఁ గన్నకమలాలయకు నుండఁ, గాఁపురం బలద్వారకాపురంబు

గీ. నీలపద్మమహాపద్మనిరుపమాన, విజయకరశంఖవరకుందవినుతమకర
కచ్ఛపముకుందశోభితఘనలసదల, కాపురం బగు నలద్వారకాపురంబు. 128

చ. పురవరసౌధవాటముల బోటులపాటలఁ జంద్రకాంతముల్
గరఁగి ప్రవాహముల్ దివిముఖంబున రా వినువాఁక యంచుఁ ద
త్తరమున వేసవన్ సురవితానము తానము సేయఁ గ్రుంకుచో
“ హారిరొ హరీ ” యటంచుఁ బరిహాసము సేయుదు రవ్విలాసినుల్.

చ అల రెడివీటివజ్రమయహర్మ్యరుచుల్ దివిఁ గప్పఁ బల్కుతో
య్యాలిఁ గనుఁగొంటి నంచు నవు డానరవాహనపుత్త్రివేశ్యకున్

జెలఁగఁగ వేలుపుందపసి చేయు నమస్కృతి మాటిమాటికిఁ; క
క్కలికియు నేను గానమును, గాంతుఁడు విన్నను నేగి పొమ్మనన్.

చ. పుడమిజనంబు లీయునునిఁ బూర్వగిరిం దగి పశ్చిమాద్రిపైఁ
బడునని యాడుకొందు రది పట్టరు ద్వారకలోనివార లె
క్కుడిమతమంచుఁ; దూరుపుటగడ్తను దోఁచుచుఁ గోట యెక్కి యా
పడమటగడ్త వ్రాలు నొకబాలునిగాఁగనుఁగొందు రయ్యెడన్. 131

గీ. మేటినాకం బెఱుంగును గోటపొడవ, గడ్తఁగలలోఁతు నాగలోకం బెఱుంగు
దీనిలోఁ దారతమ్యంబు దెలియరాదు, దానఁ బ్రథమ తృతీయ భేదములు తక్క. 132

సీ. ఆచారవంతులౌ నచటిభూదేవతల్, వావిదప్పినబ్రహ్మవార్త నగుదు
రపజయం బెఱుఁగని యచటిరాచకొమాళ్లు, రణమునవెనుకయౌ రాము నగుదు
రందఱఁ బోషించు నచటికోమటులాది, భిక్షుకు రోయు కుబేరు నగుదు
రధికధాన్యసమృద్ధి నచటిశూద్రులు తన, హలము వ్యర్థమటంచు బలుని నగుదు
రచటితేరులు మేరువులైన నవ్వు, నచటిగజములు శక్రునిగజము నవ్వు
నచటిహయములు పవమానులైన నవ్వు, నచటిభటకోటి నిప్పులనైన నవ్వు. 133

చ. ఘలుఘలుఘల్లుఘల్లుఘలుఘల్లనుఘంటల నొప్పు కాలిపా
గొలుసులు మందపున్నడలకుల్కులు హుంకరణంబు లౌరచా
పులవిడిబాటులారజపుఁబూనిక లాసికలన్ మనోద్ధతుల్
దలఁపఁగ గంధసింధురములా యనఁ బొల్తురు వారకామినుల్. 134

క. వడి గలిగి మృదుపదంబుల, నడవడిచే మిగిలి యౌ ననన్ సాదుల కె
క్కుడునగఁ జొప్పడుఁ దగునడ, గడు నలవసఁ దురగవితతి గరితలనంగన్. 135

ఉ. అంగన నీపు పువ్వులఁ గలాపెపె; యౌ మగవారు లేరు; లే
కం గడిదేరినావె వలు లౌ; వెలమం గొనుమోవి కేనె; బం
తిం గనుండ దాఁచి; తది తేరపఁ జూపుదురా విటుండ; కొ
న్నంగడి మారుబేరములె; యంచు వచింతురు పుష్పలావికల్. 136

గీ. అట్టిపట్టనమెల్ల నేకాధిపత్య, మున ధరింపుచున్నాఁడు నీమగఁడు నేఁడు
శ్రీపె పట్టపుదేవి గానోపు దీవు, మమ్ము నేరితిఁ బ్రోతువో మఱపులేక. 137

ఉ. నీడలు వారుమేడల ననేకము చూచితి నాఁడు మేడ లా
మేడలలోన నొక్కమగమేడ భవత్పతికొల్వుమేడ యా

వెదకఁ దూర్పుప్రక్క నొకమేడ చెలంగఁగ శౌరితోడ నీ
వెదకు నెవ్వ రాధ్యు లన మీపువుఁబోఁ డనిపల్కె నవ్వుచున్. 138

సీ. మనువ మగరాలచవికె నీమగఁడు నేను, నీప్రసంగము లాడ నానీడ పార
నచట నొకచిల్క ననుఁ జూచినట్టులుండె, నవల నెవరన నెవరులే రనియె శౌరి. 139

చ. ఇటు ననుఁ బంపినన్ మొదట నే నటు వోయినత్రోవఁ దప్పి చీఁ
కటి నడిమిద్దెటిండఁబడి కాంతమణుల్ బయలంచు భ్రాంతిచే
నట నెగఁబ్రాఁకి తాకి తడవాడుచు గూడులవెంట దూరి యొ
ప్పటిప్రహరిముంగలం బడి కృపన్ గడవెళ్లితి త్రోవచూపఁగన్. 140

మ. ఒకకేళీగోపురమందు వింత గనుఁగో నూహించి యాపైన నిం
చుక కాలూనిన గిఱ్ఱునం దిరుగ నచ్చోఁ బోవరాదంచు బు
ద్ధికిఁ దోఁచెన్ మఱియొక్కవింత విను మాతీరంబునం దొక్కబొ
మ్మ కరం బెత్త నిజాలకున్ బడఁతిగా మల్లాడుచు న్నవ్వితిన్. 141

ఉ. గోలతనంపుఁజిల్కయని కోమలి నవ్వకు ; నీవు ముందుగా
జేలవుగాక తప్ప దొక పెద్దహజారముఁగన్న వీఁడు గో
పాలుఁడు వీఁడు కృష్ణుఁ డనుభ్రాంతిని జిత్తరుబొమ్మలెల్ల నా
పోలికనున్నఁ బైఁబడక పోదువె ; తాళుము ; రేపె చూచెదన్. 142

క. సైచు మని పలుక రాధిక, యోచిలుకా యింత యేల యుడికించెదవే
నీచిత్తము నాభాగ్యం, బాచతురుం డెపుడు వచ్చు నని యడుగు నెడన్. 143

సీ. కొండ కాభీరపూర్ణ రాకేందుముఖులు, నగుచు నేమక్క విన్ననైనావు నీవు
మాటలేమన మతి యేటిమాటలనుచు, నొకటిపైఁబెట్టు నిదెమాట కొకటియుండ. 144

వ. అనిన నవ్వలివృత్తాంతంబు చెప్పుమనుటయు. 145

ఉ. సింధుగభీర ! శీతకరశేఖరజూటనటద్వియన్నదీ
బంధురశీకరప్రకరపావనసత్కవితాధురంధరా !
సింధురగామినీనఖరచిహ్నవిభూషణభూషితోజ్జ్వల
త్కంధర ! నీతినూతనయుగంధర ! బర్హిణబంధుకంధరా ! 146

క. ఖరనఖరశిఖరముఖరిత, వరరవవీణాప్రవీణ ! వాణీరమణీ
శ్వరనారదహారపారద, శరకీర్తివిహార ! కృష్ణసచివకుమారా ! 147

మాలిని. సులభనవమనోజా! సూర్యసంకాశతేజా!
ఫలితహరిసుపూజా! బంధుమందారభూజా!
కలితసుకవిభోజా! కాంతసత్కాంతిరాజా!
లలితగుణసమాజా! లక్ష్మమాంబాతనూజా! 148

గద్య. ఇది శ్రీ మద్వేణుగోపాల వరప్రసాదలబ్ధ శృంగార కవిత్వవైభవ
వెలిదిండ్ల తిరువేంగళార్యతనూభవ విద్వజ్జనవిధేయ వేంకట
పతినామధేయ ప్రణీతం బైన రాధామాధవ
సంవాదం బను మహాప్రబంధంబునందుఁ

ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు

రాధామాధవసంవాదము

తృతీయాశ్వాసము

క. శ్రీకరవరవైభవని, త్యా! కమలానాథమృదుపదాంబుజభృత్యా!
యాకారవిజితనాస, త్యా! కృష్ణాపత్య! రామదాసామాత్యా!

గీ. అవధరింపుము జనకధరాధిపతికి, మతిని సంతోష మొదవ సన్మౌనితిలకుఁ
డైవశుకయోగి రోమాంచితాంగుఁ డగుచు, నవలికథయెల్ల నిట్లని యానతిచ్చె. 2

ఉ. అప్పుడు కృష్ణదేవుఁడు దయాంబుధి గావుఁ గావు మన్నచో
నొప్పిన నాగకేంద్రుకడకుం జనుదెంచినరీతి వచ్చెఁ దా
నెప్పటిగొల్లపల్లెకుఁ గవీంద్రులు గాయకులున్ సఖుల్ భటుల్
తప్పక వెంట రా రథము దారుకుఁ డింగిత మెంచి తోలఁగన్. 3

గీ. మునుపు తానున్నరీతులు మొదటికథలు, నక్కడక్కడ సఖులతో నాడుకొనుచుఁ
గనుము నట గొల్లలెవ్వరో యనుచు భ్రమయ, నడచి కృష్ణుండు నందునినగ్గరు చేరె. 4

క. బడలితిరి మీర; లిప్పుడు. విడిదిండ్లకుఁ బొండు; మిమ్ము వెనుకఁ బిలిచెదన్;
దడసితిరి భోజనానికిఁ దడయక సేదలను దేరఁదగు మీరు వడిన్. 5

చ. అని పలుకుల్ వినంబడినయంతఁ బడంతులఁ జేనదల్చుచుం
గనుబొమ నిక్క నంబరముఁ గన్గొనుచుం జెవి వ్రాల్చి కొంత సే
పున కిది శౌరిపల్కు బడి పో వినఁగల్గెనె యంచుఁ దత్తరం
బున దమకంబుఁ దాల్మి భయము న్మదము న్మదిలోఁ బెనంగఁగన్.

క. బిరబిరను సెజ్జమీఁదికి, నరిగి గవాక్షములఁ జూచి హరియే యనుచుం
బరికింప రాధికామణి, మఱియేమియుఁ దోప కపుడు మ్రాన్పడియుండెన్. 7

వ. అంత. 8

సీ. వచ్చెనా నాతండ్రి వాసుదేవుం డని, నందుండు వచ్చె నానందమునను
నాచిన్నపాపని జూచితినా యని, సొంపున జేరె యశోద ప్రేమ

మన నేస్తకాడు చేరెనటంచు గోపాలు, గుమిగూడి మూగిరి గొల్లలెల్ల
నేఁడైన దయకల్గెనే యంచు గోపిక, ల్వారుగిండ్లనుండి చూచిరి కడంగి

గీ. చెలఁగి కృష్ణుండు దుప్పటి మొలఁబిగించి, తల్లిదండ్రులపాదపద్మముల కెరఁగ
వారు దీవించి కౌఁగిట గారవించి, రపుడు వారలభాగ్య మేమనినుతింప. 9

ఉ. నందకుమారు డంత జిఱునవ్వు మొగంబున దేటకన్నులన్
బొందుగ జాఱుపూలసిగ పొంకమునన్ దల పగ్గలించు మై
గందపుబూతచే నలుపు గన్పడ కొక్కవిలాసమూర్తి విం
తందము మించినట్లు కనవయ్యె నెగాదిగ జూచువారికిన్. 10

మ. అచటం జల్లగ దల్లిదండ్రులమనం బానందముం జెంద బ
ల్కుచు గోపాలుర బుజ్జగించి నలుదిక్కుల్ జూచి తన్ జేరగో
రుచునున్నట్టి త్రిజాంగనామణులకోర్కుల్ జూపులన్ బ్రీతి జో
న్పుచు వార్వారల నిండ్ల కంపి చనె కృష్ణుం డాఁగ్లోనికిన్. 11

గీ. చని యనుంగులతోడ భోజనము చేసి, తల్లిదండ్రులతోఁ గొంతతడవు దాను
పెండ్లియాడినముచ్చటల్ ప్రేమనుడివి, వారియనుమతి నిద్రింపవలయు ననుచు 12

ఉ. ఇంపుఘటిల్ల నొక్కపడుకిల్లు గనుంగొని యందు రాధయుం
దంపుతెఱంగు వీనులవినంబడ దా విననట్లు చేరి నున్
గెంపులచెక్కడంపుబనిగీల్కొనుబంగరుపావ లెక్కి ని
ద్దంపుమెఱుంగుజాయజముదాళికరంబున దల్పు మీటినన్. 13

గీ. అమ్మ నేజెల్ల యదియెవ్వ రనగ రాధ, యెటను బోవకు మిం దెవ్వ డేల వచ్చె
నేను నీయల్లుడనటంచు నెనరుదోప, బాదములమీద వ్రాలె గోపాలమూర్తి. 14

క. లేవయ్యా దొడ్డవాడవు, నీ వని తా నవలి కేగి ని న్నెమనుచుం
దీవింప ; నిందు మునుపే, గోవిందుడు నిత్తెపెండ్లికొడు కన విందున్. 15

గీ. పాన్పుమీదను గూర్చుండె పలుకవయ్య, మీరలును మహారాజు లైనారుగనుక
నే నమస్కృతి నేసెద నిదిగొ యనుచు, మ్రొక్కి తా బాన్పుచెగువ నింపొనవసించి. 16

క. వెఱగుపడి యూరకుండెదు, హరిగూర్చి రాధ పలికె నానాటివలెను
మురిపము గలదో లేదో, యనయముదమని వచ్చినావె? యరయుము రాధన్. 17

ఉ. ఊరక యేమియున్ బలుకకుండెద వంచు దిటానసున్న శృం
గారగుణావతంస! విను గవ్గొని మిన్నక యూరకుండ ది
నో; రొక పెండ్లికైనను నను౦ బిలిపించితె? చూడ నెవ్వరున్
లేని కాదు; నీదయకు నే దగుదాన్నను గాన వేడితిన్. 18

క. గోపాలక మాటాడక, కోపంబున నుండ నెంచుకొంటిని మొదలన్
నా ప్రజ్ఞ నడవబోదని, కోపము నేనే శమించుకొంటిం బిదపన్. 19

ఉ. వేడుకకత్తె నంచు రతివింతల నిన్ భ్రమియింపజూతునో
మోడి వహింతునో భువనమోహిని నేనని కాక యేల పెం
డ్లాడితి వంచు బాధ్యతను నాడుదునో యిఁకయేమి యొందునోం
గూడనిదానవై చనవు గోరెద వెవ్వతె వంచు దూరెదన్. 20

ఉ. మానుమ మెంచిరైన నొకమంచితనానకునైన నీవు పు
ణ్యానకు మాటలాడెదవు ; నాతరమా నిను బల్మిజేసి నే
నానకుఁ బిల్వ ; నీఘనత చాలదె రాధకుఁ ; గాక కాఁకచే
నే నొకటాడనేటికి ; కది నీకు నసభ్యతఁ దోఁపనేటికిన్. 21

ఉ. దోసము కృష్ణ కృష్ణ నిను దూఱిన ; నానొసలందు ధాత మున్
వ్రాసిన వ్రాఁత కాదనుచు వ్రాయఁగ నీవశమానె ; నీవు నే
వేసట లేక యేరికని వేడుకచేసెదు పైని పైని నా
సాసల మానమేమె పయినాడుచు నిన్నన నేరమున్నదే 22

చ. ఎడనెడఁ జూడుమంటివొ ; పయిఁబయి నెమ్మది నిల్పుమంటివో ;
గడెగడెఁ గోరుమంటివొ, వగింబడుమంటివొ, వేఁగుమంటివో,
బడలుమటంటివో ; యరుచిపాల్పడమంటివొ ; సిగ్గు నెగ్గులే
కడలుమటంటివో ; పొరలుమంటివొ ; మూర్ఛమునుంగుమంటివో. 23

ఉ. ఒక్కతెభ్రాంతిచేఁ బొరల నొక్కఁడు మాన్పగఁ బూఁటకాఁపె ? నే
నెక్కడిదాన నీవు మును పెక్కడివాఁడవు నాకు నీకు నే
మక్కరయున్నదైన నొక రాజెడిపల్కులు నేనె బల్కెదన్
గ్రుక్కక ; యాయెఁ బోయె నవి కొన్నిదినాల ఋణానుబంధముల్. 24

మ. మన మానాఁడు మహావినోదములఁ బ్రేమ ల్మీఱ భోగించుట
ల్వీను మీనాఁటికి నిద్ద అొక్కరొకరిన్ వేసారుటల్ వింతలై
కనుపించెన్ రచియింపనేరచి కవుల్ కల్పింప లోకానకున్
వినరా ; నింతియుచాలు ; మీఁదికథ లీవీనుల్ వినన్ లే వికన్. 25

ఉ. అందుకు బైసిమాలి యొకయత్నము చేయకయుంటి నేని నా
యందుఁ బదాఱువేల కొకయంశము రాదు భవత్కటాక్ష ; మీ
సందున భోజకన్యకయు సత్యయుఁ దృప్తివహించినంగదా
యిందఱమీఁద రాధ యిఁక నేటికిఁ జాలదె జీవనానికిన్. 26

మ. తుని నెట్లయ్యెదనో యికేటికి విరక్తుల్ రేపు నీరుక్మిణీ
సుదతీరత్నము నీవు వాదుఁగొనఁ బొంచుల్ చేరి నే నల్కఁదీ
ర్చెదనో యెవ్వ రెఱుంగువారు మఱి నీచిన్నారిపూఁబోండ్ల నే
ర్పొదవంగాఁ గయిసేసి పెద్దతనమై యుండంగ నేఁ గందునో. 27

మ. సతమా పొత్తులవన్నె కాఁడని గణించన్ లేక యీగొల్లగు
బ్బెతలన్ బోరితి నేఁటిదాఁక ; నది చూపెన్ జూడు చేసేత ; నా
గతి నీపట్టపురాండ్రకై యొకతె వల్కన్ గారణం బున్నదే ?
యతిమాత్రం ; బెవ రేమి సేయ నిఁక మధ్యస్థుండవై తన్నిటన్. 28

సీ. పాలువెన్నలకుఁ జేఁబడెడునాఁటికెకదా, యాదరించు యశోదమీఁది ప్రేమ
వేడుకతోడ ముద్దాడునాఁటికెకదా, మిక్కిలి నందునిమీఁది ప్రేమ
వ్రేపల్లె దూడల మేపునాఁటికెకదాఁ మేలమా గొల్లలమీఁది ప్రేమ,
అబ్బినయెడల మల్లాడునాఁటికెకదా, మిక్కిలి మాబోంట్లమీఁది ప్రేమ

గీ. తండ్రి వసుదేవుఁ డయ్యెను దల్లి యిపుడు, దేవకీదేవి యయ్యెను దేవరకును,
సఖులు నృపులైరి రాబోంట్లు సకియలైరి, చాలదే నేఁడు క్రొత్తసంసారమయ్యె. 29

మ. విమలాత్మా ! యొకవిన్నపంబు వినుమా వ్రేపల్లెలో నున్నపా
పమునన్ మానితొ నన్ను ; నేను మెలఁగేపాపాన వ్రేపల్లెపై
మమతల్ మానితొ, యింతిమాత్రము వచింపన్ లేవె ; పుణ్యంబు నీ
కమరున్ గారణకార్యముల్ దెలిసి యోగ్యాయోగ్యము ల్బ్చెదన్.

ఉ. యేమిటికంటివేని విను మిక్కిడివారలు నాఁటినుండి నీ
వేమొ త్యజించి నాకొఱకె యీడకు రావని యాడుకొందు రా
సామి యెఱుంగు నీమనసు జన్మముదాల్చుటయాదిగాఁగ నా
నాముఖబాధలం బడితి నల్గురికిం బగయైతి నీవగన్. 31

చ. నిలువని ప్రేమదోసమున నెంజిలి నీకు వచింప ; నేరికిన్
దెలుపుదు నిందుకోసమె యతిత్వర రమ్మని కమ్మఁ బంపుటల్
పొలుపుగ నేఁటితో మనసులోఁ గలత్రొక్కుడు లెల్లఁ దీఱె ని
ర్మలమిఁకమీఁద నేమయిన మంచిది యం చిది సమ్మతించితిన్. 32

మ. ఇల నీమోహపుటాండ్రు నీవు పదివేలేండ్లున్ మహారాజులై
కలిమి న్బల్మిని జల్లనై బ్రతుకు డింక న్నన్ను నాపేరునుం
దలంపబోకు ; తలంప నేమిపని ? యాదైవంబు నీతోడనే
కలసెన్ ; బాసలు నీకు మేలొసఁగు బోకంజాతపత్రేక్షణా. 33

శా. దైవం బెంతకుదెచ్చె? నీవలపు లేదా నాఁటికి? న్నేఁటికిన్
ద్రోవల్ పుట్టెనె? నాఁటి దీగుణమె కాదో; నాఁటి విమ్మేనులే
కావో? లేక యిదేమి; యీ వడత; లీకైలాట; లీమోసముల్;
నీ వాకృష్ణుఁడ వేను రాధనెకదా నీ రేజపత్త్రేక్షణా! 34

ఉ. ఇన్ని దినంబు లే బ్రతుక నెంచుట యేమిటి కంటివేని యీ
కన్ను లదేమొ నిన్నుఁ దమకాంక్షలుదీఱఁగఁ జూడఁగోరె; నే
నున్నది దేవుఁడుం దెలియకుండునె; దేవుఁడటందు నీకు లే
కున్నను మాఁకు బామరిక మున్నది యున్న దినాలలోపలన్. 35

ఉ. వంచన మాని గుట్టు మగవానికి నాఁడుది మించి యియ్యఁగా
దంచు వచింతు; రావది యదార్థము; ముంగల నిన్ను నొక్క టా
సించినదానఁ గాన నది చెప్పకతీఱదు; నేనుబడ్డపా
ట్లెంచఁగ రాధ దయ్యముసుమీ యిది యేమని చిత్తగించెనో. 36

సీ. ఒంటిగాఁ బవళింప నూరక నాగుండె, యదరంగ నెగవైచినట్లు తోఁచు
వడిలేచి తెగువతో నడవనూహించుచో, నదుముచుఁ బైఁబడినట్లు తోఁచు
కాదని యటులేవ గమకింప వడఁకుచు, నదియేమొ కుదియించినట్లు తోఁచు
గోరంతయుబునుగాఁ గూర్చుండఁదలఁచుచో, నట్టె సివంబాడినట్లు తోఁచు

గీ. వెఱ్ఱిపట్టినఁ గొంతవివేక ముండు, జలధిలోఁబడ్డ నొకతెప్ప గలిగియుండు
నింతగా దిక్కు దెసలేని యిట్టివెతలు, నాతలనె పెట్టవలెనె యాధాతకైన. 37

మ. అడిగేవారొ; మనంబుచల్లఁగను మాటాడేటివారో; ప్రియం
పడ నూరార్చెడివారొ; మిక్కిలిదయన్ భాషించుచున్ బుద్ధిఁదె
ల్పెడివారో; ధృతిలేక యేడ్చుచు మొఱల్ వెట్టంగఁ గన్నీళ్ళు చేఁ
దుడిచేవారొ; యొకింత లేఁబగలు నాతో వేఁగువారో కదున్. 38

చ. నలువురునవ్వఁగా నడవినక్కశివంబయి పొర్లి యంతలో
మెలఁకువ వన్న నే నుపశమించుక క్రుళ్ళుచు లోన మించినన్
దెలివిని దెచ్చుకొంచు నొకదిట్టతనాన దినాలు ద్రోసి యిం
తలరితి నిన్నుఁజూచితి దురాసలు రోసితి మేలు చేసితిన్. 39

ఉ. ఓర్పున భాగ్య మింతెయని యూరక నీపలు కెంతుఁగాక యీ
నేర్పు లిఁకేమి యుల్లిడవు నీవని నేనపు డెత్తి పెంచి యీ
డేర్పను, నేఁడు తాము రమియించి ముగించను, తమ్ముఁజూచి ని
ట్టూర్పులతో నిటుల్ కరఁగియుండఁగ నేనదియేల యింకిటన్. 40

శా. నామీఁదన్ దయ యుంచుమయ్య యనుచున్ మానంబుతో రాధికా
భామామరత్నము చెక్కు కేలనిడి గోపాలుం గనుంగొంచు వీ
ణామాధుర్యకలస్వనంబు దొలుకం దా నేడ్చెఁ గన్నీటనున్
గోముం జన్నులు దొప్పఁదోఁగి కడకన్ లో వెక్కుచున్ స్రుక్కుచున్.

క. కాంతాళంబున రాధా, కాంతామణి రోదనంబు గావింప
కాంతుఁడు గుణవంతుఁడు నర, కాంతకుఁ దపు దలుకఁ దీ...వని వడి లేవన్. 42

క. ముకుచెవు లదరఁగ గోపము, ... మున కొకవింత దోఁప స్రుక్కుచు రాధా
ముకురాస్య రాక రాకని, మకరాంకునితండ్రి కనియె మఱిమఱి కినుకన్. 43

క. ఎనిమిదిరసములఁ గాంతల, నెనయం గ్రను బెండ్లియాడి యిఁక నొకకొమ్మై
పెనుపొందుహాస్యరసమున, నను మచ్చిక సేయ వచ్చివాఁడవె కృష్ణా.

క. నాతోడిది నీకేటికి ; నాతో డిఁక బలుకరాకు ; నాతోడిసఖుల్
నీతికి జాతికి వెలిగా, జాతురు నీతోడిచెలిమిఁ జేసిన నన్నున్. 46

క. కడనుండి యాడవలసిన, యడియాసలమాటలెల్ల నాడుము నాపై
నిడవలసిన నేరం బిడు, గడిదేరితి నాఁటిరాధ గాదిఁక మెలఁగన్. 46

వ. అవి సవతులపయిం బొడము ... నునం బెరుఁగుకినుకచేత నొకటిసేయం జేతఁ గాని వితంబున లేనికలంకలు ...నంబునం దొలఁక తొందరపడి యెందునుం ద్రోవగానని కొందలపాటున వెనుకముందఱతోఁచక యన్నియుం జేసి తటస్థుని విధంబున నున్న సన్ని...నప్రియభావి వియోగానల్పకందర్ప హేతిఘాతంబుల నిలువునం గృశించి కలితకంకణనయన ...చు నప్పటప్పటికిఁ దలఁ ద్రిప్పనుఁ దప్పక తనుఁజూచు నప్పడంతిఁ గటాక్షించి యించుకవిచారించి యిది యేమనియుం దలంపక తెగించియున్నది యెందు నపవమ్మ్రకలం బడువారివనంబు లొడంబడికలం గాని ...ర వని వినయావరసంభాషణంబుల షోడశసహస్రరాజకన్యకామనోహరుం డిట్లనియె. 47

చ. పడఁతిరో ...ఁడు నీకుఁ గలపాటివిచారము మాకు లేదె ; నీ
యడుగుల వ్రాలి కొంతప్రియ మైనఁ దుద న్వివరింతు నన్నచో
దొడిబడ నానఁ బెట్టితివి ద్రోహము చేసినవాఁడ గాను నా
చిడిముడి యెల్ల విన్నపము చేసెదఁ దాలిమి నూఁకొనన్వలెన్.

మ. మును బాల్యంబున నీవు ప్రోవనితతిన్ మోదంబుతో నున్నచో
వను నానావిధగండముల్ బొదువుచున్నన్ నీకటాక్షంబుచే

తనె కాదా కపవెళ్లఁగలె నది రాగా నాఁడు బాలెంతయుం
మను బంద్లంమను గాలియంచుఁ దరులంచున్ మాయలం చందుమే.

క. వెనుకన్ దెలిసెను కంసుని, పను పని యది తెలియలేక బలిమిని బిలువన్
జనవలసె మధుర కవ్వల, వినవుందువె మాకు యచట విడివడినకథల్.

సీ. తల్లిదండ్రు లయ్యుఁ దార గాకుండిరి, చెరలఁ దగిలి వెడలఁ దెరువులేక
వసుదలంచు దేవకిని వసుదేవుని, వరయవలదె దోషమా లతాంగి

ఉ. కట్టిడి కేతలు స్వైతలుఁ గంసునితో డనె దీకొనంచు నే
గుట్టువహించి రాజ్యమునకున్ బరు వానక వానితండ్రికిం
బట్టముఁగట్టి యాకుదురుపాటవునంతను నిల్చి యం ను
న్నట్టుల నిన్నుఁ జూడవలెనంచుఁ దలంచుక పైనమానెడన్. 52

మ. సకియా ! కంసునిఁ జంపినామని జరాసంధుండు రోసాన నూ
రక మామీదఁ జలంబుతో దిగి యహోరాత్రంబులున్ గోటఁ జు
ట్టుక పోరాడు బలంబుతో మరలి పోటుంబంట్లతో డుల్లు నా
బకశాటానకుఁగాదె యీనడుమ నేఁ బార్వారి డాఁగుండితిన్. 53

క. ఈదకువచ్చినఁ గాదని, యాడకునుంబోక మనము హాయిగ నెచటన్
కూడానుండుదుమో యని, వేడుకను సముద్రు నడిగి విను నేర్పమియున్.

గీ. వనధినడుమను ద్వారక యనగ నొక్క. పురముఁ గల్పించి యందు గాపురము గాఁగ
నచటివారల రప్పించి యచటి కేను, బైనమెయ్యంటి నింతలోపలనె వినుము. 55

శా. వాండ్లు న్వీండ్లు ననున్ బడంతి యనుచున్ వాత్రువ్వఁగా వించు దా
వింద్లమ్మ్రల్ శిశుపాలుఁ డందుకొని శీవిం కైకొనం దోడ వి
ల్కాండ్ల న్వాని జయించి రుక్మిణి నటుల్ వంశాభి మానంబుకై
పెండ్లాడన్వలసెం బయోజముఖి దప్పేనిన్ శమింపందగున్. 56

చ. ఇవతల నొక్క రాజు తనయింట నొ రత్నము పోయెనంచు నా
యవుదల నింద మోపఁ బరిహారముగా నొకజాడ వెంబడిన్
దవుల వనాంతరంబునను దన్నని మెచ్చి పురాణబుక్షపుం
గవుఁ డగురామదాను తనకన్యను రత్నము నిచ్చె బల్మిచేన్, 57

క. అపు డారత్నముఁ దోలుతటి. నృపునకు నిచ్చినఁ గుమారి నిచ్చె నతండున్
జపలాక్షి నిందసోకిన, యపకీర్తికి వారిఁ బెండ్లియాడఁగవలసెన్. 58

గీ. గడమువారల నొక్కొక్క కారణాన, వటు బ్రతిమ్మనంగాఁ బెండ్లియాడవలసె
నొకటి సేయంగఁబోయిన నొకటివచ్చు, నెదుటివారు వివేకులై యెఱుఁగవలయు.

మ. చెరలోనం బడువారు లేరొ ? దయచేసేవారలు స్లేరొ ? కా
తరలంచు న్విడిపించఁబోయిన నదే తప్పే ? పదా ్లు రా
తెనవ ల్నా మెడఁ జుట్టుకోవలెనె యాదీనత్వముం జూడకే
మరుమాటాడఁ దెగింతు ; రేమనివచింపన్ లేక పెండ్లాడితిన్. 60

క. ఈలాగున నొక్కొక్కతెఁ, జీలలువలె దగులుకొనఁగఁ జేసెను దైవం
బేలా యొడలెఱుఁగనిశిశ, మేలోకమునందుఁ గలదె యిది నిజమానే.

మ. ఇదిగో చేసినపాప మీపలుకులం దేమాత్రముం దప్పినం
బదివే లేల భవత్పదంబులు దలంపన్ యోగ్యుఁడం గాను సం
పదతోడన్ బలగంబుతోఁ బ్రతిభతో భాగ్యంబుతో నున్న నీ
మది కింపౌనని నీప్రతిష్ఠయని కొమ్మా నమ్మితి న్నెమ్మదిన్. 62

ఉ. ఏనటు గాకవారలపయిన్ దయగల్గినవాఁడ నైన నో
మానిని ! నిన్ను నింత బతిమాలుచు నే సమయంబుఁ జూచి యే
మేనియుఁ బల్కఁగాని దయ నింతటిమోహము నీకుగల్గినన్
మానక నాదువెంబడిని మచ్చిక రమ్మిఁక యుక్తులేటికిన్.

ఉ. అన్నియు విందు నాకుఁగలయట్లు పదార్థవపాలు మేలు నీ
కున్నదె ? నీకుఁదాఁ దెలియదో ? యవివేకపుఁజేఁత నోరు లే
కున్నది గాన నిన్నులుక నొందెద ? లోకమువా రెఱుంగరే
కన్నుల కల్కి నీవు దయగల్గుట నే దయగల్గియుండుటల్. 64

క. అదియేల యాఁడుదానికిఁ, గొదవ లిడన్ రాదు గానఁ గొదువగు నేనే
యదయుఁడ మహాపరాధిని; మదవతి యిఁకనైన మోడి మానఁగరాదే. 65

మ. అనిపల్క న్వినలేక రాధిక సరోజాక్షు న్నిరీక్షించి క్ర
మ్మనిట్టూర్పు లడంచి గద్గదిక నేమే నాడఁగాఁబోయి యే
లని తానె తలయూఁచి యోయి, విను కృష్ణా ! జాణవం చందు రే
మున గల్పించుచు నేఁ డెటింగితిమి సొంపుల్ గుల్కునీపల్కులన్.

క. వేవిధముల నీమోహపు దేవులకథ కథలుగాఁగఁ దెలిపెద వోఁగా
నేపినవలె ననుబ్రజ్ఞకొ, నీవేడుకొ కాక యేమినేరుపు చెపుమా. 67

క. నిన్నెవ్వ రడిగి రీకథ, లిన్నియు ; నిన్నెవరు కొదువ లిటు లాడిరి, మా
కున్నవి దయ లని యెవ రిను, కున్నా ; రీటక్కు లేల ; నోయి మహాత్మా. 68

చ. వెడవిలుకాని చేఁ ధనువు వేసరియున్నది ; యందుమీఁద నీ
యుడుకులమాట లేమిటికి నూరక యాడెదు నేర్తునంచు ; ముక్
బిడుగునఁబడ్డవారి కొరకంగొని [illegible] దు[illegible]క తావితల్
విడు విడు చాలు నెంతయవివేకము నేఁ డిటులయ్యె వేడుకల్. 69

గీ. మమ్ము హాస్యంబులాడక మానవేని, నాడవలసినయటులెల్ల నాడు మీవు
నేను విని తాళలే నని హాసమునను, జెవుల నంగుళులను జొన్పి శిరము వంప. 70

చ. ఇది కదియంగ వేళ యని కృష్ణుఁడు పానుపు డిగ్గి రాధికా
మదవతిచెంతఁ జేరి నును మై పులకించి చెమర్ప నొక్కకే
లుదుటునఁ దీసి కన్నుఁగవ నొత్తుక నాతి కోపమున్న మం
చిది చలమేల నొక్కకె చెవిచే విను నా దొకవిన్నపం బనన్. 71

క. ఒక చెవి మూసుక విన్నప, మొక చెవి విను మనినమాట కుల్లములోనన్
ముకురాస్య వాదులాడక, మొక మోరఁగఁ జేసి కొంత మోడి వహించెన్. 72

ఉ. ఇప్పటి కింతె చాలునని యేమియునున్ బెనఁగాడఁ[illegible]క యా
కప్పురగందితో ననియెఁ గంజదళాక్షుఁడు కోపగించి యో
యొప్పులకుప్ప నీ విటుల నుందువె యుండిన నుండు మోముటుల్
ద్రిప్పఁగ నేమిచేసితిని దిన్నఁగఁ గన్నులు విచ్చి చూడవే. 73

క. నీమనసు రాకయుండిన, మోమైనం జూపరాదె మోసంబట వే
మామిళ్ల కాజ్ఞలైతే, కామిని గ్రుక్కిళ్ల కాజ్ఞ గలదే యెందున్. 74

ఉ. కోమలి లోకమందు నొకకొన్నిదినాలకుఁ గాదె కామినుల్
కాముకులందు నిల్పుదురు కాంక్షలు పిన్నటనాఁటనుండియున్
గోమున నెత్తిపెంచితివి కోరిక లుంచితి వాదరించి నే
మేము యెఱుంగఁజేసి తిపు డెవ్వఁడ నింతని రాకరింపఁగన్. 75

చ. ఎఱుఁగనివాని నన్నుఁ జెలి మేటికిఁ జేసితి వాసఁగొల్పి నీ
సరసము నీవిలాసమును చాల మనంబున నాఁటె నిన్నిఁకన్
మఱవఁగఁజాల నేల బతిమాలఁగఁజేసెద వేమిపోయె ని
న్నరగడె నేపు కూడిన కృతార్థుఁడ నౌదుఁగదే తలోదరీ. 76

మ. కలలోనైనను నీవె దైవమని నేఁ గన్గొందు నాడెందమున్
దెలియన్నేర్తువు దైవయత్నమున నెంతే నేరముల్ చేసినన్
జాలుకం జూతురె ; బుద్ధిగా నడుపుమంచుం దిద్దుకోరాదఁటే ;
చెలి ! నీచిత్తము నాదుభాగ్య మిఁక నాజీవంబు రక్షింపవే. 77

చ. కనికర ముంచవో, నెనరుగల్గినదానవు కావొ ; భేద మీ
తనువులతోడ రాదనినదానవు గావొ ; పడంతి యింతలో
మనలనుజూడలేక నదుమంత్రపువారు గుబారుచేసి గొ
బ్బున నినువంటిదాని కెగఁబోసిరి నాతలపొప్పకుండఁగన్. 78

చ. చిలుకలకొల్కి నీసొబగుచిన్నెల నీనును దేటపల్కులన్
వెలసె మనంబు కొంత, రతివేడుకలన్ జవిచూపి తేనియున్
బలుకులకేమి నాతనువు పావనమా ; నటమీఁదిమాటకున్
ములుచనుగాను నీమనసుముచ్చటఁ దీర్చెద నోతలోదరీ. 79

క. అహమికను నన్నుదూఱిన, తహతహచే నపుడు నీకు దయలేదనుచున్
బహువిధముల నెదురాడితి, నహహా నాయంతవెతల నందవె నీవున్. 80

ఉ. కంతునిగంతు లెంచి కమగంటికిఁ బుట్టెఁడు నీరునించి యం
తంతకుఁ దల్లడించి ధృతి యుల్లలనాడఁగ నిచ్చగించి యా
ద్యంతములుం దలంచి చెలులాడుకొనన్ దలవాంచి వాంఛచే
నెంతవిరాళిఁ బొందితివొ యెంతకృశించితివో తలోదరీ ! 81

చ. చెలి నినుఁబాసి యే నిదురఁజెందమి ఱెప్ప లెఱుంగుఁ గాఁక చేఁ
దలఁగుట మేనెఱుంగు రుచిదప్పుట జిహ్వయెఱుంగు నొంటి నే
నిలుచుట నీవెఱుంగుదువు నిన్నును నీమదిలోనిచింతయున్
దలఁచిన గుండెలోదిగులు దైవమెఱుంగును బ్రాణనాయికా. 82

చ. నలువురిమాటలున్ వినక నాతలిదండ్రుల నమ్మఁబోక పె
ద్దలు తెలుపంగ నూఁకొనక దైవమునుం గొలువంగలేక నీ
చెలిమియె భుక్తిముక్తి యని చేరితి నింతటిదానవౌట నేఁ
దెలియక మోసపోతిఁ బరదేశినిఁ జేసితి వంగనామణీ. 83

క. ఈవగను వగకు వగకును, భావనతో నూఱుపద్యములు చెలి నీకై
యీవఱకును రచియించితి ;, నీవేగతి ; లోకమెల్ల నినుఁగొనియాడున్

ఉ. చిత్తులకత్తెలిచ్చకముఁ జేయుచుఁ బైపయి నాసఁగొల్ప నే
నత్తఱి నన్నియు న్మఱచి యంతకుఁ జొచ్చితి ; బొంకనేర ; నా
దత్తిఁక నీవు నేవగను దండనఁజేసినఁ జేయఁజెల్లు ; నీ
చిత్తము నాదుభాగ్య మిఁకఁ జెప్పెడిదేమి కురంగలోచనా. 85

ఉ. ద్రోహినటంచు నేఁడుగద తోఁచెను ; ముందటి చిన్ననాఁటి నా
మోహముఁజూచియైన నను ముందుగఁ గైకొనరాదె. కోప మే
లే హరిణాక్షి ! నాపడత లేగతినుండిన నుండెఁగాక ; యీ
దేహము నీయధీన ; మిదియెంచియుఁ గౌఁగిటఁ జేర్పరాదఁటే. 86

సీ. ననచూపక ఫలించు పనసభూజముభంగి, సుదతిరో ! మును మేలు చూపినావు
పూచినంతనె కాచి పొల్చుమామిడిమాడ్కి, నెలఁతరో ! మది దయ నిలిపినావు
పూచి పిమ్మట రాలిపోవుపాటలిలీలఁ, దరుణిరో ! కలప్రేమ దాఁచినావు
పూచి కాచి ఫలించు భూకల్పకమురీతి, మగువరో ! యిఁకనైన మనుపఁగలవు

గీ. నీకు నీయంతఁదోఁపని నెనరు ప్రేమ, బలుకువగలను నడతలఁ దెలుపవశమె
నిన్నువంటిది ననువంటినెవరువానిఁ; జలము సేయుట యిది పూర్వఫలము గాదె.

క. కలికీ ! పలుకవె ; చిలుకల, కొలికీ ! దయఁ జూడరాదె ; కోపం బేలే ?
యలికీరంబుల కిదిగో, యళికెను నాడెంద మెందు కలయించెదవే.

గీ. ఆన విడు నీదుపదములనైన వ్రాలి, వేడుకొనిఁయెద దయపుట్ట విన్నవించి
పడతి కాదని హృదయతాపంబు దీఱ, నాన విడువుము నీయధరామృతంబు.

గీ. రమణి దాసరితప్పు దండమునఁ బోవు
నందు రందుకు నోఁచనై తిందువదన !
యింక దయనేలుదో భాగ్య మింతో యనుచుఁ
దొలుతఁ దను దోడితెచ్చినచిలుకఁ జూచి

చ. కడకడయుండెదేమె చిలుకా ! మును నమ్మిక లీవొసంగఁగాఁ
దొడిఁబడి నమ్మి వచ్చితిని దోచినరీతిని విన్నవించితిన్
గడపట నేమిలేక ననుఁ గంతుని చేతికి నప్పగించె మీ
పడఁతుక, యేను గా దనుచుఁ బల్కదు ; నీవును నూరకుండెదే ?

చిలుకలకొలికికిఁ గలికికి, నలుకఁట పలుకదఁట చలములఁట నీవైన
గులుకువగఁ గులుకుకపురపు, బలుకలొలుక వలపుఁ జిలుకఁ దలుకవె చిలుకా !

గీ. మరుఁడు గుఱిగాఁగ నేనాడుమాట యొకటి
చెవులఁ జొరదాయె చిలుక యీచెలికి నేఁడు
నూఁద త్రిప్పంగ దారంబు సూ[illegible]వడు
భామ యిటులున్న మగవాఁడిఁ కేమిసేయు. 93

వ. అనిన రాధికాతిలకంబు తనపెంపుడుచిలుకం బేర్కొని యిట్లనియె. 94

క. నే నెవ్వతెఁ దను మనుపను, దా నెవ్వడు నన్ను వేఁడఁ దనకు న్నాకున్
బూనిక నేసంబంధము, నైనను నీ వడుగ చేరవా యని గదుమన్.

వ. చిలుక యిట్లనియె.

క. నీ వనఁగా నతఁ డనఁగా, నే వినగా జాల ; నెల్లనీతులు గీతుల్
నీ వెఱుఁగు దాత డెఱుఁగు, బోవే యనఁ గృష్ణు డలుక మొగమునఁ దోలఁకన్.

గీ. ఇంత పనిలేనిపనికి నే నేల పెనగ, ననుచు మెడజాఱుసిగఁ గేల నదుముకొనుచుఁ
దగటుదుప్పటి [illegible]టుగ ఘటించి లేచి తలయూఁచి రాధను జూచి పలికె.

ఉ. తీరనిమోహతాపమున దీనతచే బతిమాలిచూచి నే
సారితి నింక నీచెలిమి చాలును నీవెత నీకు ముద్దె ; నే
నూరికిఁ బోయెదం గరుణ యుంచవె యుంచుక యూఱడింపగా
నేరక పోతి నంచుఁ జెలి నీవెత లెంచెద విం కిమీదటన్.

చ. సొలయక యెన్నిదేశములు చూచితి నెందఱితోడ నేస్తముల్
నలిపితి నెంతముచ్చటలఁ జాలితి ; నెవ్వియు నిల్వవాయె నీ
నిలుకడమాట నీనెనరు నీరసికత్వముఁ జాల నమ్మితిన్
జెలి ! కలనైన నన్ను మఱచేవుసుమీ యెవ రెన్ని చెప్పినన్. 100

చ. కులుకుమిటారి నీవు నెలకొన్నపురంబును నీగృహంబు నీ
చెలులును నీవు నీసొలపుఁజిన్నెలు నీవగలున్ మనంబునన్
నిలకొన గుండె జల్లుమను నేఁటికిఁ దీఱనిపైనమాయె ముం
గల నినుఁ జూడనౌనె ! యపుఁగా పరదేసుల కేడవేడుకల్

ఉ. ఒక్కొక్కనాఁటినీనడతలుల్లమునం దలపోసి యే
చిక్కులకైన నోర్చి దరిఁ జేరుదుఁగా యని చాల నమ్మితిన్
మక్కువలేనిచోట బతిమాలిన నామది కందుఁ; గాక యీ
తక్కువనేస్తమైన మితిదప్పిన వేసట గాదె యేరికిన్.

చ. పకపకనవ్వుచుం జెలఁగి పైకొనుచున్ రతులం బెనంగి పా
యక మనమున్న చంద మిసుమంతయు నే మఱవంగఁజాల ; నెం
దుకుఁ బలుమాట ; లీతనువుతో నెఱనమ్మిన నామనంబుతో
నిఁక నొకకాంతతోఁ జెలిమియేమన సేయఁగలాఁడ మానినీ ! 103

చ. పలుమరు నీకుఁ గాఁబడినపాటులు నీమన సే యెఱుంగు ; నీ
చలమును నీతృణీకృతియు జవ్వని నామన సే యెఱుంగు ; న
వ్వల నను వంటి మేలుంగలవాని గడించుకొనఁగ లేవు ; నా
వలనను దూఱు లేదు ; సెలవా యిఁక నీమకు ముద్దుకోమలీ

మ. పరువై వచ్చితిఁ గాని నేరములు నాపైనుంచి కోపింను నే
నెఱుఁగ న్నామది చల్లఁజేసితివి యీ యిల్లేల ? యూరేల ? యె
వ్వరు నాకేల ? ఋణానుబంధములు గావా యన్నియు న్నేఁటితో
సరి గాఁబోలును బోయివచ్చెదఁ గటాక్షం బుంచుమీ రాధికా.

మ. అని పల్కన్ విని కల్కి యెంతపలుకయ్యా యింత గా నేరఫుం
డిన లోచేతువె రాజకన్యకల ; నెంతేఁ జాలుఁ దెల్పెల్లఁ బా
లనుచు న్నమ్మెడిగొల్లవారికడ ; నాహా నేము నీచేతులన్
గనినా ; మన్నియు నీకటాక్షమున నే కాదా ప్రవర్తించుటల్. 106

మ. నను నేఁ డెవ్వతెనంచుఁ జూచెదవు కృష్ణా నిన్నుఁ బోకుండ బ
ల్మిని బ్రార్థించెదనంచు నెంచితివొ యటాలే యంతకుం జాలనే
యనుఁగుంబోటులయిండ్ల కేఁగెదవొ భాగ్యంబాయెఁ బోపొమ్ము ప్రే
మను నేఁ జూచెద నిన్ను నన్నుఁ దెగడే మాయూరిపూఁబోఁడులన్.

చ. తెగువల నమ్మలక్కలుం పతివ్రతలై నను దూఱువారు ; నే
నోగి వినుదాన ; నీవు కడనుండెడివాడవె ; నీవు వారునుం
దగవున మెచ్చ సేయుదును ; దప్పినఁ జూచెద ; నింటికెల్లనుం
బోగడికఁ దెత్తుగాదె ; యెటుపోయెదు నిన్విడ నెన్నిభంగులన్. 108

చ. అనుచు బిరాన లేచి వనజాక్షునిదుప్పటికొంగుఁ బట్టి గొ
బ్బున నెటుపారిపోయెదవు పోదువుగా కని శయ్యమీఁదికిన్
బెనఁగుచుఁ దీయ నొయ్యనఁ దమిన్ బిగికౌఁగిటిలోఁ గదించి రా
ధను గరఁగించె శౌరి తనుతాపము దీఱఁగఁ గోప మాఱగన్. 10

చ చలమును గోప మీరసము జవ్వని కేడకు డాఁగిపోయెనో
తెలియదు కొంతసేపు తనదేహము తా నెఱుఁగంగలేక మై

పులకల నప్పటప్పటికిఁ బొంగుచు నిక్కువలంట సోలుచున్
బలుకక యూరకుండె నలమాధవుకౌఁగిట రాధ వేడుకన్. 110

క. చెలువయఁట రాధ; కృష్ణుఁడు, చెలువుండఁట; చిన్ననాఁటి చెలిమఁట; యొకటై
కలసినవారఁట; వారల, మెలకువలకుఁ దమికి మట్టుమేరలు గలవే. 111

మ. కొమరుం బ్రాయపుఁ జిన్నిచన్నుఁగవముక్కుల్ నొక్కి కోరాడి కం
ఠమునం గేలు గదించి యిక్కువలు గోటన్ మీటి నెమ్మేన లేఁ
జెమటల్ గ్రాలఁగఁ గౌఁగిలించి బడలించెన్ జొక్కి తా నెంతయున్
దమి రాధామధురాధరాధరసుధాధారల్ చవిం గ్రోలుచున్. 112

ఉ. చిక్కితి వంచు రాధ యొకచే హరికంఠము కౌఁగిలించి తా
నక్కున వ్రాలి చూడకుమటంచును నించుక మోడిసేయుచుం
జక్కెరయోవి యాని నిలజాలక కన్నరమోడ్చి సోలుచుం
బుక్కిటివీడె మందుకొని ముద్దుల నొద్దిక మాటలాడుచున్. 113

నిరోష్ఠ్యమత్తేభవృత్తము.

గిలిగింత న్నగి కాంత కాంతకృతసంకేతజ్ఞయై యిచ్చఁ జం
చలతాటంకరథాంగగండయుగయై సత్యక్తచేలాంతయై
చెలరేఁగెన్ గఠినస్తనాగ్రనఖనిశ్శేషాధరగ్రాహియై
గళనాదాంగదఘంటికాకలకలాక్రాంతాంగజేచ్ఛారతిన్. 114

చ. గళరవ ముప్పతిల్ల బిగికౌఁగిటఁ జన్నుఁ బిక్కటిల్ల నం
దెలరవ మావహిల్ల గడిదేరినవార్తలు గ్రక్కతిల్ల మే
ఖలరొద తారసిల్లఁ దెలికన్గొన లించుక సొమ్మసిల్ల నూ
ర్పులు వడిసంఘటిల్లఁ దమిఁ బొంగి లతాంగి చెలంగి పైకొనెన్. 115

ఉ. అంత రతాంతమందుఁ గమలాక్షుఁడు రాధికమోముఁ జూచి యీ
వింత లిఁకేమి తెల్పనొక వేడుకలోఁ బదివేలు వేడ్కలం
తంత ఘటింప నేర్చితి వహో నెఱయోధవు గావె నీవు నీ
వింతకు నేరకున్న బ్రమియింతువె కృష్ణుని లోకులెన్నఁగన్. 116

ఉ. కోమలి యెంత నీవుపయికొన్నను మున్నొక లేనియెమ్మతో
నామికచేత నే గతులయంద మెఱుంగక యొల్లనంటి నేఁ
డేమని విన్నవింతుఁ దనువెల్లను బావనమాయె నీఋణం
బేమిటఁ దీర్చుకొందు సొలయించితి వన్నిట నన్ను వేడుకన్. 117

క. అన విని రాధిక కృష్ణునిఁ, గనుఁగొని యానవ్వుమోము కళగలచెక్కుల్
నునుమోవియుఁ దెలిగన్నులు, గొనబునఁ బలుమారు ముద్దుగొనుచు న్నగుచున్. 118

ఉ. తేరనినిద్రమంపు దగదీఅనియూర్పులపెంపు పచ్చికా
టూఅనిమోవికెంపు చెమటూటఅనిచెక్కులసొంపు జాతియౌ
జాఅనిపైఁటలోనిబిగిచన్నులక్రొన్నెలవంకగుంపు చె
న్నార నొయారముల్ గులుక నచ్చెలి యప్పడకిల్లు వెల్వడన్ 119

క. ఆనడత నెఱిఁగి యెఱుఁగని, దానివలెనె యాయశోద తా నుండఁ దనుం
దానయి నందుం డడిగినఁ, బోనీ మఱకేమి యనుచుఁ బొలఁతుక నవ్వెన్, 120

క. ఈరీతిఁ గొన్నిదినములు, కూరిమితో రాధ వగలకున్ లోనై యా
శౌరి వసియించి యొకనాఁ, డారమణిన్ సమ్మతిల్ల నాడి సుముఖుఁడై. 121

గీ. పదిదినములకు మఱలివచ్చెదనటంచుఁ, దల్లిదండ్రులతోఁ దెల్పి యెల్లచెలులఁ
బూర్వసఖులను బ్రియమున బుజ్జగించి, రాధతోఁగూడ వెడలె నమ్మాధవుండు. 122

చ. రథముపయి న్వసించి కవిరాజులు రాజులు నేస్తకాండ్రు వే
విధముల వెంటరా నమితవేగముతో నతివైభవంబుతో
నధికముదంబుతోఁ దలఁచినప్పుడె ద్వారక కేఁగుదెంచె దన్
రథగజవాజివీరభటనాథు లెదుర్కొనఁగా మహోన్నతిన్. 123

ఉ. ఇట్లు పురంబుఁజేరునెడ నేమనితెల్పుదుఁ దోరణాలమే
ల్కట్లను మంచెలన్ బురుజుల న్వీడితేరులఁ జప్పరాలయ
ర్కట్ల జవాదివాసనలు ఘుమ్మన బంగరుమెడలన్ జెలంల్
పొట్లముగా సుమంబులను బోయఁగ నబ్బుర మయ్యె రాధకున్. 124

మ. హరిఁజూడన్ బురమెల్ల ఘల్లుమనె; నావో రాధ మాకేడ దా
పురమైవచ్చెనటంచు రుక్మిణిమొదల్ పూఁబోఁడు లేమేమొ యెం
చిరి; శ్రీకృష్ణుఁడు పూర్వపక్షములఁ దా సిద్ధాంతముల్ చేయునే
ర్పరిగానన్ సరిమిద్దెలోన నిడెఁ బూర్వస్నేహయౌ రాధికన్. 125

మ. పయిపై రుక్మిణిసత్యభామల రమింపంగాఁ బదార్వేలుక
న్నియలం గూడఁగ నిర్వికారుఁ డనిన న్నిర్మోహియై నిర్జితేం
ద్రియుఁ డౌనన్నను దాళియుండె వెనుక; న్నిక్కంబుగా రాధపై
దయవాఁడై యపుడున్నచిన్నెలు వృథాతత్త్వంబు లయ్యెం గడున్.

ఉ. చేకొని మంత్రులం గడియె సీమవిచక్షత ; కార్యదక్షము
ల్చేకఁ గువాళ్లయం గడియె ; విద్యలఁ బెద్దతనంబులన్ గుల
స్త్రీకులశీకంబులం దడియెఁ; జిన్నెలఁ గేమన రాధతోడిదే
లోకము గాఁగ నుండె నిఁక లోపలు కాముకుఁ డంచు నెంచరే.

చ. కన విడలేక జక్కవలకైవడి రాధయు మాధవుం డిటుల్
దవులుకయుండఁగాఁ దమరు తాళక రుక్మిణి సత్యభామ జాం
బవతియు మిత్రవిందయును భద్ర సుదంత కళిందజాతయున్
రవరవ నాడుకొంచు నొకరాతిరి లక్ష్మణయింటి కేఁగినన్. 128

చ. పడఁతుక మ్రొక్కి వారికి సపర్యలు సేయుచుఁ దాను వారు నొ
క్కెడ వసియించి నెచ్చెలుల నెవ్వరి నుండఁగనీక యోజనల్
నడుపుచు నీసునం దెగువ నల్వురు నాలుగుమాటలాడఁగా
నుడుకుచు సత్యభామ విః యోక్తుల రుక్మిణితోడ నిట్లనెన్. 129

గీ. నన్ను గయ్యాళి యందు రీకన్నెలెల్లఁ, దెలియవినవక్క పట్టపుదేవి వీవు
ప్రేమ నీతోడిసాటిగాఁ బెనఁగఁజెనె, దానవారాతి పారిజాతంబుకొఱకు. 130

ఉ. ఎన్నఁటికైన వానిచను వెవ్వతె నమ్మనె కృష్ణ కృష్ణ యా
యున్నదినాలలోన దయయుంచినవానివి తానఁ బెద్దనన్
బిన్నను గాకయుండ నడపించును ; చేసెడిబాసలంటిమా
యెన్న వశంబుగాదు నిజ మించుక లేదు తలంచిచూచినన్. 131

ఉ. ఇంచుక రాధనుద్ది మును పే విని వేఁడితి ; వారు వీరుఁ గ
ల్పించిరటంచు నో రదిమి లేదని బొంకెను నాఁడు ; నాఁడె యి
ట్లించుక యొద్దికైన మన మింతకు రా నడపింతుమే యిఁకం
గొంచెములోనె దానిపయిఁ గూరిమి తప్పునె ? తప్పె యోజనల్.

వ. అనిన జాంబవతి సత్యభామ కిట్లనియె. 133

ఉ. ఎందుకుఁ దప్పె యోజనలు కృష్ణునితంట తెఱంగి దానిపై
నిందఘటింప నేమగును నేఁడవుఁ గా దనువారు లేరుగా
కందఱుఁ గారటంచు నిపు డక్కట రాధిక మేలుగల్గెనా
యందె రమింపఁగావలె నహర్నిశముం బనియేమి యేరికిన్. 134

వ. అనిన మిత్రవింద జాంబవతితో నిట్లనియె. 135

ఉ. ఎవ్వారికిం బనేమి యని యేటికిఁ బల్కెదు నాఁడు నీవు నే
మెవ్వరమంచు నుల్కితి; మొకించుక నేర్పుల నాటపాటల
న్నవ్వుల లోనుజేయవలె నాఁటికి నాఁటికి గాక రచ్చలన్
రవ్వలఁ బెట్టినన్ మనసు రంజిల నేర్చునె యెట్టివారికిన్. 136

వ. అనిన భద్ర మిత్రవిందతో నిట్లనియె. 137

ఉ. రచ్చల రవ్వలన్ మనసు రంజిలదంటివి; రాధ కేమిట
వచ్చెఁ బ్రతిష్ఠ నేఁడు; మగువా మనమందఱ మొక్కమాటగాఁ
గచ్చెగ శౌరితోడఁ బలుకన్వలె రాధకు మాకుఁ గూడునే
యిచ్చలు మేము గావలెనొ నీ కది కావలెనో యటంచిఁకన్. 138

వ. అనిన సుదంత భద్రతో నిట్లనియె. 139

చ. అదివలె మేముగావలెనొ యంచిపు డాడిన దాని మానునే;
యదివలె మీరుఁ గావలె నటంచను; నింకొక నేర్పు దెల్పెదన్;
పదటము లేక నందఱముఁ బద్మదళాక్షునితోడఁ బోక నేఁ
డిదిమొదలున్ దెగించినవహిన్ సమయంబు ఘటింపఁగావలెన్. 140

వ. అనినఁ గాళింది సుదంతతో నిట్లనియె. 141

చ. సమయము సేయఁ గృష్ణునకు సాగకపోయిన దేమి; యందుచే
నమరఁగ రాధ కేమికొదువయ్యెను; చిన్నటనాఁటనుండియున్
దమి తలకెక్కియున్న దయదప్పునె నేర్చిన మేనిమందుమం
త్రములను బూని వానికిని దానికి భేదము సేయఁగాఁదగున్. 142

వ. అనిన లక్షణ కాళిందితో నిట్లనియె.

ఉ. మందును మంత్రమంచనెదు మంత్రము లిప్పుడు పాటిఁదప్పె; నీ
యందఱు మెచ్చ నే నొకయుపాయముఁ దెల్పెద రాధ చెంతకే
పొందుగఁ జెప్పిపంపుదము "బుద్ధిని బెద్దవు నీవు, నీకు మా
కెందుకు వాదు నీవె తగ నెంచుక దిట్టము సేయు" మంచొగిన్. 143

వ. అనిన రుక్మిణీరమణీశిరోమణియక్కామినీమణులం గనుంగొని నవ్వుచు నిట్లనియె. 144

ఉ. నిందలు సేయ నెందుకుఁ దృణీకృతి యెందుకు మించనాడఁగా
నెందుకుఁ గాదు కూడ దననెందుకు మోడివహించి యుండఁగా
నెందుకు మందు మంత్ర మననెందుకు దైన్యముతోడ వేఁడుకో
నెందుకు సేవచింతు నొకయిక్కువ యించుక విందురేనియున్. 145

మ. మనోభోగంబుల నేమితక్కువలుగా మన్నించె నేవేళకై
నను మాటాడఁడో బుజ్జగింపఁడో రతిన్ మల్లాడుచుం దృప్తిగాఁ
దనువుల్ సౌఖ్యము లొందఁజేయఁడో మహాతాత్పర్య చిత్తంబునన్
మనలోనన్ మనవారె యీర్ష్యలు వహింపన్ వారివే నేరముల్.

సీ. ఒకనిసొమ్మేమి వేఱొక్కనిసొమ్మేమి, చక్కెర కమరునే చిక్కఁదనము
లోకులు గననేమి తా కనుంగొననేమి, వెన్నెల పూనునే విన్నఁదనము
అంత గైకొననేమి యింత గైకొననేమి, యమృతాన కబ్బునే యల్పతనము
చెంత నుండిననేమి చేత నుండిననేమి, విరిబంతి కబ్బునే వెగటుఁదనము
గీ. ఒకతె చవిఁగొన్న లేదె మోవికిని ఉపి, నలుగురును జూడ లేదె నవ్వులకుఁ దెలివి
మాట యొకమాటువిన్నఁ జాల్ మనసు తృప్తి, శౌరికడనుండినను లేదెసంతసంబు. 147

మ. వినుఁ డేవేళను గష్టుఁ డేనగరికిన్ వేంచేసెఁ దా నెవ్వతెం
గని మాటాడెను వార లప్పటికిఁ బల్కన్ మేర సర్వజ్ఞుఁడౌ
ఘనుఁ డేలా పొరపొచ్చెముల్ నడపు నింకన్ మానుఁ డీవార్త లా
య్యన నారాధ యొకింత విన్న మనకే యౌఁ జిన్నపో హీనముల్.

చ. అన నిది యుక్తమంచు నపు డందఱు సమ్మతిఁజేసికొంచు మె
ల్లనె తమయిండ్ల కేఁగి యొకలాగున నుండిరి వారిమాటలే
యొనరికఁ బొంచులుండి విని యొద్దికఁ బెంపుడుచిల్క గ్రక్కునన్
దనకువచింప రాధ విని తా నది శౌరికిఁ దెల్పెఁ గల్పనన్. 149

క. ఈనుడువు లిపుడు వింటివె, యానడుమను నీవు చిలుక నంపిననాఁడే
నానావిధముల నడిగిరి, మానవతీ! నీదురాక మహి నల్పంబే. 150

వ. అనిన రాధికావధూతిలకం బతిముదంబునఁ గృష్ణునితో నిట్లనియె.

సీ. పల్లెతావులనున్న గొల్లదానిని దెచ్చి, నిధిరత్నములయందు నిలిపినావు
చెలఁగి రాధామాధవుల చెల్మి హో యన, బిఱుదైనకీర్తిఁ గల్పించినావు
ప్రౌఢలైన కిరీటపతులకన్యల మాని, ననుఁ బ్రాణపదముగా నడపినావు
సకలవిద్యారహస్యము తెలుంగఁగఁ జేసి, దేహ మానంద మొందించినావు
గీ. నేఁడు నాపాలిదైవంబు నీవె యనినఁ, జాల దీమాట నామహోత్సాహమునకు
యెంతసంతోషపడెదనో యెఱుక లేదె, మొదటి కిటుచేయు సర్వజ్ఞమూర్తి వీవు 152

గీ. ఒకటఁ గొఱఁతయులేక నే నున్నదాన, నైన నావిన్నపం బిపు డాదరింపు
నీదుపట్టపుదేవులు నేను నీవు, బంతిభుజియింపవలె రేపు సంతసమున. 153

చ. అని మఱునాఁడు వారికిఁ బ్రియంబుగ సమ్మతిగాఁగ శౌరిచే
తనె పిలిపించి వారలును దానును గృష్ణునిఁగూడి బంతులై
యనువుగఁ బంచభక్ష్యపరమాన్నములన్ జవు లెంచికొంచు భో
జన మొనరించి ధాత్రికరసారసలై ముదమంది రందఱున్. 154

మ. నవరత్నస్థగితంపుసొమ్ములను నానాగంధపుష్పాదుల
న్నవరంగత్కనకాంబరంబులను గాంతల్వింతలై చేరి చు
ట్లవసింపం గొలువున్నమాధవునిసందన్నిల్చి యా రాధ మ
క్కువతోఁ బల్కెను గప్పురంపునునుబల్కుల్ దళ్కులం జిల్కఁగన్.

మ. పాలుపా రుక్మిణిసత్యభామలకు నీపూఁబోండ్ల కాయున్నక
న్నెలకు న్నేఁ జెలికత్తెనై తెలిపెదన్ వీరల్ భవత్స్త్రీతికై
కలహం బందఁగనేల? పంచి వరుసల్ గల్పించి గోపాల వీ
రలరక్ దిట్టము చేసి చేసెదనుమాధ్యస్థంబు నే నిర్భయన్. 156

చ. ఒకనెల కొక్కమేర వినుఁ డున్నదినంబులలోఁ బదాఱువే
లకును బదాఱునాళ్ళు ; లవలన్మతి యాఱ్గురి కాఱునాళ్లు నొ
క్కొకటిగ లక్ష్మణాదులకు నొప్పగు ; సత్యకు రెండునాళ్లు ; నం
దుకు నొక హెచ్చు రుక్మిణికిఁ దోఁచినచో దయ నిల్పు పెత్తికిన్. 157

గీ. అనుచు నోయక్కలార నే నంటి ననుచుఁ, గోప మంచకుఁ డీమేర కొదువగాదు
సమ్మతిలుఁ డంచుసతులమొగమ్ముఁ జూచి, హరికి మొదలుగ రాధ యందరకు మ్రొక్క

క. కూర్చుండు మనుచు రాధం, గూర్చి పడంతుకలు మెచ్చుకొనుచుం బ్రియముం
గూర్చిపలుకంగఁ గృష్ణుఁడుఁ, గూర్చుండఁగ నిడియె నవ్వుకొనుచుం జెంతన్. 159

ఉ. అంతట వారి వారిని గృహంబులకున్ సెలవిచ్చి రాధికా
కాంతను గృష్ణదేవుఁడు తగనే గరఁగించి చెలంగి వింతకున్
వింతలుగాఁ దమిన్ వరుసవెంబడి నందఱయిండ్ల కేఁగి యా
త్యంతవిలాసమార్గముల దక్షిణనాయకుఁ డయ్యె నున్నతిన్. 160

క. విను రాధామాధవకృతి, మనమున నిడి వినినఁ జదివి మఱి వ్రాసిన మె
చ్చిన యాధన్యాత్ములకున్, వనజాక్షుఁ డొసంగు సకలవైభవము దయన్. 161

గీ. అనుచు శుకయోగి తెలుప నజ్జనకవిభుఁడు
కృష్ణుఁడును రాధయును గాక యింకను గలరె
దైవము లటంచు వారల భావమునను
దలఁచి మ్రొక్కుచు శుకయోగిఁ గొలిచియుండె. 162

ఉ. కృష్ణయమంత్రివృత్తి ! సుకవీంద్రముఖాంబుజకంజమిత్ర ! శ్రీ
కృష్ణపదాబ్జసంతతవశీకృతచిత్త ! నవీనచిత్తజా !
జిష్ణుసమానభోగ ! గుణచిత్రవిశేష ! గభీరసాగరా !
వైష్ణవసమ్మతప్రకటవస్తువిచారణ ! మంత్రివారణా ! 163

క. చతురతరవచనరచనా, చతురానన ! కవినిధాన ! సంతతదానా !
మితభాషణ ! హితపోషణ !, మతితోషణగుణధురీణ ! మాన్యవిహారణా ! 164

మాలిని. మగదలకులధీరా ! మానినీచిత్తచోరా !
యగణితగుణహారా ! యర్థిరాధాకుమారా !
నిగమవిధివిహారా ! నిత్యసౌఖ్యానుసారా !
సగరభవగభీరా ! చారుశృంగారవీరా !

గద్య. ఇది శ్రీమద్వేణుగోపాల వరప్రసాదలబ్ధ శృంగార కవిత్వవైభవ
వెలిదిండ్ల తిరువేంగళార్యతనూభవ విద్వజ్జనవిధేయ వేంకట
పతినామధేయ ప్రణీతం బైన రాధామాధవ సంవా
దంబను మహాప్రబంధంబునందుఁ సర్వంబును
తృతీయాశ్వాసము.
సంపూర్ణము.

పోతులూరి వీర బ్రహ్మముగారి జీవితము

'భారతాధ్యాత్మిక ప్రభా భాగ్యమొక్క భరతజాతికగాక యెవ్వరికి గలదు'

అయ్యలారా! విశ్వప్రపంచైక విజ్ఞానఫలదాయిని, వేదకల్పకమున కాలవాలము, సంకల్పమాత్రమున జగన్నిర్మాణమొనర్పదక్షులగు దపోధనుల కాస్పదము, సత్యగతాదిదిదృక్షాదీక్షితులైన హరిశ్చంద్రాదు లేలిన పవనభూమి, పరశురామ, ద్రోణ, పాండవేయాది వీరులంగన్న వీరమాత శంకరాది మతాచార్యులకు పుట్టినిల్లు. భువనైకపావని యని ఖ్యాతి నందిన భరతఖండంబున నెందరో మహాత్ములు పుట్టి గిట్టుచున్నారు. మీరు గాంధీమహాత్ముడు తిలక్ మొదలగువారి నెందఱనో చూచుచున్నారు. రామకృష్ణ పరమహంసాదులను విని యున్నారు. రామదాసాదుల జీవితముల నుజదివియున్నారు వారందరిని మితిమీఱిన భూతభవిష్యద్వర్తమానవేది, అద్వైతసమాంబునిధి, పక్కా వేదాంతి గృహస్థాశ్రమములో వుండి పరతత్వమెఱింగిన బ్రహ్మవేత్త అతని కాలజ్ఞానవచనములనుజూచి వేదాంగవేత్తలు విభ్రాంతులైనారు. తత్వజ్ఞాన వైదుషి, గృహస్థాశ్రమమందుండియే నిత్యశుద్ధిగా నెఱపిన వైష్ణవ సంపత్తి, యోగీంద్రులు తలక్రిందు లగుట జూపిన మహత్త్వము, వేనోళ్ల పొగడని వేదాంతులే లేరు. అమ్మహానీయుని నిప్పటి నెఱింగిన వారు వేళ్ళమీద లెక్కపెట్టదగినట్లుగా నున్నారు. ఆతడే పోతులూరి వీరబ్రహ్మపరమయోగి ఆ తత్త్వవేత్తజీవితచారిత్రము జనసామాన్యమునకు సుబోధకమగునటుల సులభశైలిలో యించుమించు 200 పుటలలో సమకూర్చి ప్రచురించినాము. దానింజదివినవాడే ధన్యుడు నేడే చదువ యత్నింపుడు. దానివలన నీవాంఛ ఫలితము మున్ముందు తెలియగలదు.

వెల రు **1-0-0**